తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ ఆదివారం 26-02-2024 పేజీలు-12

## ప్రమాదం ఎలా జరిగిందో అర్థం అవ్వట్లేదు

### ఆ టైంలో నా మైండ్ బ్లాంక్అయ్యింది ఎమ్మెల్యే లాస్య నందిత పీఏ, డ్రైవర్ ఆకాష్

హైదరాబాద్,ఫిబ్రవరి24: కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత యాక్సిడెంట్ కేసులో ఆమె పీఏ- డ్రైవర్ ఆకాష్ పై కేసు నమోదయ్యింది. ఆకాష్ నిర్లక్ష్యపూరితంగా కారు నడపడం వల్లే లాస్య చనిపోయిందని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఆకాష్ నుంచి పటాన్ చెరు పోలీసులు స్టేట్ మెంట్ తీసుకున్నారు. మెజిస్ట్రేట్ ముందు స్పృహలో ఉన్న ఆకాశ్ వాగ్మూలం ఇచ్చాడు. దానిలో ఏముందుంటే.. " దర్గా నుంచి హైదరాబాద్ చేరుకుని.. లాస్య కారులో ఉన్న అక్క కూతుర్ని వేరే కారులోకి ఎక్కించాం. లాస్య తినడం కోసం వెళ్తామని చెప్పడంతో హోటల్స్ వెతుక్కుంటూ వెళ్లాం. ప్రమాదం ఎలా జరిగిందో అర్థం


మిగతా 2లో..

## సెల్లార్ నిర్మాణాలపై అనుమతి తీసుకోవాలి

### స్పష్టం చేసిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్,ఫిబ్రవరి24: అపార్ట్మెంట్లోని బేస్మెంట్లో 2012 భవన నిబంధనల ప్రకారం వాచ్మెన్ గదితోపాటు రెండు మరుగుదొడ్లు నిర్మించుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో వీటి నిర్మాణం చేపట్టవచ్చని, అయితే ముందస్తు అనుమతి తప్పనిసరి అని తేల్చింది. హైదరాబాద్లోని మోహన్ నగర్లోని సీటీఓ కాలనీలోని అన్నపూర్ణ అపార్ట్మెంట్ బిల్డర్ కె.రమేష్ సెల్లార్లో వాచ్మెన్ గది నిర్మాణంపై ఈ నెల 7న జీహెచ్ఎంసీ జారీ చేసిన షోకాజ్ నోటీసును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ అంశంపై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. 500 చదరపు గజాల విస్తీర్ణంలో 15 ప్లాట్లు ఉన్నాయని, భద్రత కోసం సెల్లార్లో

మిగతా 2లో..



## ఇందిరమ్మ రాజ్యం అంటే దాడులా!!

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణలు

హైదరాబాద్,ఫిబ్రవరి24: తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుంది అని కాంగ్రెస్ చెప్తోందని, నిజంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. ప్రశ్నిస్తే దాడులు, నిర్బంధాలు, ఎదురిస్తే కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మండిపడ్డారు. ఆయన శనివారం తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు. 'జర్నలిస్ట్ శంకర్పైన దాడి చేసి హత్య చేసే ప్రయత్నం చేశారు. సాయి రామ్ రెడ్డి హస్తినాపురం కాంగ్రెస్ ప్రెసిడెంట్కి చెందిన అనుచరుడు. పథకం ప్రకారం శంకర్ను చంపాలని చూశారు. గొడవపడినట్టు ఇద్దరు మహిళలను పెట్టి పథకం ప్రకారం చేశారు. పాశవికంగా శంకర్పై దాడి జరిగింది. ఈ దాడిని అందరూ ఖండించాలి. ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?. అక్షరంతో ప్రశ్నిస్తే అయుధంతో దాడులు చేస్తారా?. హత్యలు చేయటమే ఇందిరమ్మ రాజ్యమా?'అని బాల్క సుమన్ ప్రశ్నించారు. ఇది ప్రజా పాలన లాగా లేదు, ప్రతీకారంతో జరుగుతున్న పాలన లాగా కనిపిస్తుంది. సీఎం రేవంత్రెడ్డి తన ప్రమేయం లేకుండా తెలంగాణ వచ్చిందనే ప్రతీకారం ఉన్నట్టు ఉంది. అనేక మందిపై కేసులు నమోదు చేస్తున్నారు. ప్రజలు ఇలాంటి దాడులు గమనించాలి. ప్రజలకు సుపరిపాలన అందించే ఉద్దేశ్యం లేదు. ఇలాంటి దాడులను ఖండిస్తున్నాం'అని క్రాంతి మండిపడ్డారు.



## ఢిల్లీకి తెలంగాణ బిజెపి నేతలు

### సీట్ల కేటాయింపుపై పెద్దలతో చర్చ

హైదరాబాద్,ఫిబ్రవరి24: ఢిల్లీకి తెలంగాణ బీజేపీ నేతలు వెళ్లనున్నారు. సీట్ల కేటాయింపులపై చర్చించనున్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ (ఃజీనిటతి ఃూజీనితీజా), లక్ష్మణ్, డీకే అరుణ (ఆఐ ంసబీనిజీ), ఈటల తదితరులు సాయంత్రం బీజేపీ అగ్రనేతలతో సమావేశం కానున్నారు. పార్లమెంట్ అభ్యర్థుల ఎంపికపై అధిష్టానంతో బీజేపీ నేతలు చర్చించనున్నారు. మార్చి రెండో వారంలో అభ్యర్థుల ప్రకటన చేయాలని బీజేపీ భావిస్తోంది. హైకమాండ్ వద్ద ఒక్కో నియోజకవర్గం నుంచి మూడు పేర్లతో లిస్ట్ రెడీ చేయనున్నారు. సిట్టింగ్లు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయంకు మళ్ళీ అవకాశం లభించనుంది. మల్కాజ్గిరి నియోజకవర్గానికి బీజేపీలో తీవ్ర పోటీ నెలకొంది. మల్కాజ్గిరి సీటును ఈటల, చాడా సురేష్ రెడ్డి, పన్నాల హరీష్ రెడ్డి, వీరేందర్ గౌడ్, కూన శ్రీశైలం గౌడ్ తదితరులు ఆశిస్తున్నారు. మహబూబ్నగర్ స్థానంలో డీకే అరుణ, శాంతికుమార్, జితేందర్ రెడ్డి మధ్య పోటీ నెలకొంది. ఖమ్మం సీటును పీవీ రమేష్, గల్లా సత్యనారాయణ, రంగా కిరణ్లు ఆశిస్తున్నారు. చేవెళ్ళ నుంచి కొండా విశ్వేశ్వరెడ్డి, భువనగిరి నుంచి బూర నర్సయ్య గౌడ్ పోటీ దాదాపు ఖరారు అయ్యారు. బీఆర్ఎస్తో పొత్తుపై హైకమాండ్ నుంచి క్లారిటీ తీసుకోవాలని రాష్ట్ర బీజేపీ నేతలు భావిస్తున్నారు.

## మేడారంలో ప్రబలిన డయేరియా

### అప్రమత్తం అయిన వైద్యసిబ్బంది

### స్థానికంగానే వైద్యసేవలు అందచేత

ములుగు,ఫిబ్రవరి24: మేడారం జనజాతరను తలపిస్తోంది. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కోలాహలంగా మారింది. ఈ క్రమంలో ఎండవేడిమికి కొందరు నీరసించారు. కొందరికి వాంతులు విరేచనాలు కావడంతో వైద్యసిబ్బంది అప్రమత్తం అయ్యింది. కుంభమేళాను తలపించే రీతిలో లక్షలాది జనం పోటెత్తారు. చివారి రోజు కావడంతో మేడారం వెళ్లేదారులన్నీ కిటకిటలాడుతున్నాయి. ఇంతపెద్దఎత్తున జనం ఒకచోట గుమిగూడటంతో పాటు జంపన్న వాగులో సామూహిక స్నానాలు ఆచరిస్తుండంతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది.అలాగే జనం ఒత్తిడికి భక్తులు సొమ్మసిల్లిపడిపోతున్నారు. అలాంటి వారి కోసం మేడారంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఎక్కడికక్కడ ఏర్పాటు చేశారు. కుంభమేళాను తలపించే మేడారంలో భక్తులు సదుపాయాలు అందించడం ఎంతో కీలకం. అత్యవసర ప్రాథమిక చికిత్స సత్వరం అందించకపోతే ప్రాణాలు కోల్పోయే

మిగతా 2లో..



## ఆటోలో ప్రయాణించిన కేంద్రమంత్రి రూపాల

### ప్రజలతో ముచ్చటించి సమస్యలపై ఆరా

హైదరాబాద్,ఫిబ్రవరి24: పాతబస్తీలో బీజేపీ విజయ సంకల్ప సభలో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా నగరానికి చేరుకున్నారు. ఉప్పల్ ప్రాంతంలో ఆయన ఆటోలో ప్రయాణించారు. జనాలతో ముచ్చటిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఓ కేంద్రమంత్రి అయి ఉండి ఇలా సాధారణ ప్రయాణికుడిలా ఆటోలో ప్రయాణించడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇందుకు

మిగతా 2లో..

# ప్రమాదం ఎలా జరిగిందో అర్థం అవ్వట్లేదు


మొదటిపేజీ తరువాయి..

అవ్వట్లేదు. ఆ టైంలో నా మైండ్ బ్లాంక్అయ్యింది." అని ఆకాష్ పేర్కొన్నారు. ఇక ప్రమాదం జరిగిన తీరును స్థానిక డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ముందు వెళ్తున్న వాహనం ఢీకొట్టిన తర్వాత ఎమ్మెల్యే కారు కంట్రోల్ కాక ఓఆర్ఆర్ పై లెఫ్ట్ సైడ్ రెయిలింగ్ కు ఢీ కొట్టిందన్నారు. ప్రమాదం కంటే ముందే కారు ముందు భాగం పగిలి కింద పడిపోయి ఉందన్నారు. నిర్లక్ష్యంగా అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని వెల్లడించారు. లాస్య నందిత సోదరి నివేదిక ఫిర్యాదుతో ఆకాష్ మీద ఐపీసీ సెక్షన్ 304 ఏ కింద పటాన్ చెరు పీఎస్ లో కేసు నమోదు అయ్యింది. శుక్రవారం ఉదయం 5గంటల 15 గంటలకు ఆకాష్ తమకు ఫోన్ చేశాడని తెలిపారు. ప్రమాదం జరిగిందని.. ఇద్దరికీ దెబ్బలు తగిలాయని లోకేషన్ షేర్ చేశాడని నివేదిత ఫిర్యాదులో పేర్కొన్నారు. తీరా స్పాట్ కు వెళ్లి చూస్తే కారు నజ్జు నుజ్జు అయి కారు మాత్రమే ఉందని ఆమె తెలిపారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సదాశివపేటలో ఓ దర్గాలో మొక్కులు చెల్లించడానికి ఎమ్మెల్యే లాస్య నందిత తన కుటుంబ సభ్యులతో వెళ్లారు. అక్కడి నుంచి తిరిగొచ్చి కుటుంబ సభ్యులను ఇంటి దగ్గర దింపిన తర్వాత టిఫిన్ కోసం సంగారెడ్డి వైపు వెళ్లారని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. ప్రమాదంలో లాస్య చనిపోగా.. ఆకాష్ కాళ్లు విరిగాయి. షామీర్ పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డు పైకి లాస్య కారు ఎంట్రీ అయినట్లు పోలీసులు గుర్తించారు. నిద్ర మత్తులోకి జారిపోవడం వల్లనే ప్రమాదం జరిగినట్లు ఆకాష్ చెప్తున్నప్పటికీ అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# సెల్లార్ నిర్మాణాలపై అనుమతి తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

వాచ్‌మెన్ గదిని నిర్మించామని పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. దీన్ని కూల్చివేయాలని జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు జారీ చేశారు. భవన నిబంధనల ప్రకారం వాచ్‌మెన్ గది నిర్మాణాన్ని చేపట్టవచ్చు. కేవలం షోకాజ్ నోటీసు మాత్రమే ఇచ్చామని, దీనిపై వివరణ ఇచ్చేందుకు పిటిషనర్ కు అవకాశం ఉందని మున్సిపల్ శాఖ తరపు న్యాయవాది తెలిపారు. వాచ్ మెన్ గది నిర్మాణానికి అనుమతి తీసుకోవాలన్నారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. నిబంధనల ప్రకారం వాచ్‌మెన్ గది నిర్మాణానికి నిబంధనల ప్రకారం అనుమతి ఉన్నప్పటికీ ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఇక్కడ పిటిషనర్ ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టారని, ఈ నెల 24లోగా షోకాజ్ నోటీసుకు వివరణ ఇవ్వాలని పిటిషనర్ ను ఆదేశించింది. అంతే కాకుండా వాచ్‌మెన్ గది నిర్మాణాన్ని క్రమబద్ధీకరించేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. షోకాజ్ నోటీసుపై వివరణతో పాటు, పిటిషనర్ క్రమబద్ధీకరణ దరఖాస్తు (అప్లికేషన్స్) చేస్తే, దానిపై నిర్ణయం తీసుకునే వరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించారు. క్రీడాభివృద్ధిలో భాగంగా ఐఎంజీకి అప్పగించిన భూమిని రిజిస్ట్రేషన్ రద్దు చేయడంపై బాధ్యులైన అధికారులపై ఏం చర్యలు తీసుకున్నారని మరో కేసులో హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రయివేటు కంపెనీకి అప్పగించిన భూమికి బాధ్యులైన వారిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఏకపక్షంగా భూముల బదలాయింపు కేసులో ప్రభుత్వమే దోషి అని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందన్నారు. చట్టం తెచ్చే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. వాదనల అనంతరం తదుపరి విచారణను ధర్మాసనం 28కి వాయిదా వేసింది.



# ఆటోలో ప్రయాణించిన కేంద్రమంత్రి రూపాల

మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు.. బీజేపీ చేస్తున్నది విజయసంకల్ప యాత్ర కాదని అది విహారయాత్ర అని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండునెలల కాలంలో నే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపరంగా సక్సెస్ అయ్యారని చెప్పారు. ప్రజలంతా రేవంత్‌ను హర్షిస్తుంటే బీజేపీ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.



# మేడారంలో ప్రబలిన డయేరియా

మొదటిపేజీ తరువాయి..

ప్రమాదం కూడా ఉంది. అందుకే తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున వైద్య శిబిరాలు ఏర్పాటు చేసింది. మేడారంలోని టీటీడీ కల్యాణమండంపలో 50 పడకల ఆస్పత్రిని సిద్ధం చేసింది. అయితే జాతరకు వచ్చే భక్తుల్లో ఎక్కువ మంది అశుభ్రమైన తినుబండారాలు, నీరు తాగి డయేరియాకు గురయ్యారని వైద్య బృందాలు వెల్లడించాయి. ఎక్కువ మంది విరోచనాలతో బాధపడ్డారని తెలిపారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని వైద్యశాఖ పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. జాతరలో వివిధ ప్రాంతాల్లో 40 ఉచిత వైద్య శిబిరాలతో పాటు ఎమ్జర్గ÷న్సీ సమయంలో భక్తుల వద్దకు వెళ్లేందుకు 40 మొబైల్ అంబులెన్సులు, ఇరవై 108 వాహనాలను జాతరలో నిరంతరం భక్తులకు అందుబాటులో ఉంచారు. వీటితో పాటు గ్దదె ల సమిపంలో అన్ని విభాగాలకు చెందిన వైద్య సిబ్బందితో నాలుగు రోజుల పాటు జరిగిన జాతరలో భక్తులకు నిరంతర సేవలందిచారు. భక్తులు సైతం నిరంతర ఉచిత వైద్య శిబిరాల వద్దకు వచ్చి సమస్యలను చెప్పుకొని మందులు తీసుకువెళ్ళారు. ఎండ వేడికి తోడు ఉక్కపోతతో మేడారంభక్తుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెద్దసంఖ్యలో వచ్చిన భక్తులు తోసుకోవడంతో పాటు...గంటల కొద్దీ క్యూలైన్ లో నిల్చుని నీరసించిపోయారు. అలాగే సమయానికి తినకపోవడం, అపరిశుభ్రవాతావరణంలో తినడం వల్ల భక్తులు విరోచనాలతో బాధపడ్డారు. కొందరు భక్తులకు ఫిడ్స్ రాగా...మరికొందరు గుండెపోటుకు గురయ్యారు. దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్న భక్తులు మరింత ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.

బీపీ, షుగర్ ఉన్న భక్తుల కోసం వైద్య సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జాతర జరిగినన్ని రోజులు నిరంతర వైద్య సేవలు అందించినట్లు వైద్యాధికారులు తెలిపారు, ఒక్కో షిఫ్ట్ లో 50మంది చొప్పున విధులు అందించారు. ఎమర్జెన్సీ వైద్యం అవసరమైన వారిని ములుగు ఏరియా ఆస్పత్రితోపాటు, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చిన్నపాటి వైద్య సేవలను వైద్య శిబిరంలోనే అందించినట్లు వైద్యధికారులు తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలతో వచ్చిన తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవుడి దయతో ఎలాంటి విపత్తులు సంభవించలేదని వారు వెల్లడించారు.

# మొగి పురుగు సోకే..వరి పంట ఎండే

## ఆందోళనలో అన్న దాతలు

## అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

**జగదేవపూర్, ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి):** అన్నదాతలు ఎంతో ఆశగా సాగుచేసిన వారిని మొగి పురుగు కబళిస్తుంది. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులతో పంటకు నష్టం జరుగుతుంది. డిసెంబర్ జనవరి నెలలో వేసిన పొలాల్లో మొగి ఉధృతంగా ఉండటం వల్ల రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. సాగుచేసిన నెల రోజుల్లోనే మొగి పురుగు సోకి ఎండిపోతుంది. దీని వ్యవసాయ అధికారులు గుర్తించారు. గజ్వేల్ నియోజకవర్గంలో 61, 598 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. అన్ని మండలాల్లో మొగి పురుగు ప్రభావం అధికంగా ఉంది. ఏటా వరిలో పురుగు ఉధృతి పెరుగుతూ పోతుంది. అయినా రైతులు పంట మార్పిడి చేయడం లేదు. పొలం పూర్తిగా ఎండిపోకుండానే మళ్లీ సాగు చేపట్టడం దుక్కిలో సల్ఫర్ అధికంగా ఉండటంతో పొలాలు వదులై పొరుగుతాకడికి వరి గురవుతుందని అధికారులు చెప్తున్నారు.

**నారుమడుల ప్రభావం**

ప్రస్తుతం యాసంగిలో వరి నాడు మడులపైనే రెక్కల పురుగు ఉంది. నివారణ కోసం మూడు కేజీల గుళికలు పురుగు మందు పిచికారి చేసి నాట్లు వేశారు. పురుగు పెట్టిన గుడ్లు ఎదిగి కాండం కింద బాగానే తొలుస్తున్నాయి. తర్వాత దశలో కంకి తెల్లగా మారుతుంది. చివరికి దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉంది. పురుగు మందుల పిచికారితో రైతులపై ఆర్థిక భారం పడుతుంది. గుళికలు పొలంలో చల్లిన పెద్దగా ప్రయోజనం ఉండడం లేదని రైతులు వాపోతున్నారు.

**యాజమాన్య పద్దతులు పాటించాలి: ఏఓ వసంతరావు**

ప్రస్తుతం వరిని మొగి పురుగు ఆశిస్తుంది. రైతులు యజమాన్య పద్ధతులు పాటించాలి. పురుగుమందు పీచుకారి చేయాలి. నాటిన పది నుంచి 20 రోజులకు ఫెర్టీరా, గుళికలు ఎకరానికి నాలుగు కిలోలు లేదా కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు పిచికారి చేయాలి. నాటిన 40 రోజుల తర్వాత కాండం పురుగు కనిపిస్తే ఫ్లూబెడమైడ్ 40 %ఎశ్రీ% ఎకరాకు పిచికారి చేసుకోవాలి.



## ఓట్ హక్కును నోటుకు అమ్ముకోవొద్దు,

**స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్,**
**సేవా బృందం ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమం,**

కల్వకుర్తి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)

ఓటు హక్కును నోటుకు అమ్ముకోవొద్దని నిజాయితీగా వినియోగించుకోవాలని స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు




శివకుమార్ అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో స్వామి వివేకానంద సేవా బృందం, నెహ్రూ యువ కేంద్రం,సభ్యుల ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ ఓటును రాజకీయ నాయకులు ఇచ్చే డబ్బుకు అమ్ముకోవొద్దని నిజమైన సేవ చేసే,ప్రజల సమస్యలు పరిష్కరించే నాయకుడిని ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవ బృందం సభ్యులు చింటు,హర్షిత్, సాయి,భారత్,తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువు రోడ్డు ను పట్టించుకోని అధికారులు.

**మోమిన్ పేట్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**

వెల్చాల్ దుర్గం చెరువు మధ్యలో మైనింగ్ వల్ల మైనింగ్ లారీ లు పోవడంతో రోడ్డు అతి ఘోరంగా మారింది. దుర్గం చెరువు గ్రామానికి వెళ్లాలంటే రోడ్డు ఏమాత్రం బాగాలేదని లేదని ఆటో డ్రైవర్లు ప్రైవేట్ వాహనాదారులు అంట్టునారు. దుర్గం చెరువు గ్రామానికి రావాలంటే మేము రాము అని అంట్టునరు. దుర్గం చెరువు గ్రామానికి రావాలంటే వాహనాలకు రోడ్డు భగలేదని మేము రాము అని సమాధానం చెప్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లే కూడా ఎవరు దీని పట్టించుకోవడంలేదని గ్రామస్తులు చెప్పడం జరిగింది మా గ్రామంలో ఉన్న బైకుల పైన వెల్లలంటే రోడ్డు చాలా ఘోరంగా ఉందని బైకులు చాలా పడువుతునాయని గ్రామస్తులు చెబుతున్నారు మా ఊరికి రోడ్డు వేసి మా గ్రామాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ బ్లాక్ లను ఆపేస్తామని చెప్పడం జరిగింది దుర్గం చెరువుకు వెళ్లాలంటేమూడు బ్రిడ్జిలు ఉన్నాయి ఇంతవరకు అవి పూర్తి కాలేదు. కాంటాక్టర్ నిర్లక్ష్యం%శీ% అధికారుల నిర్లక్ష్యమా మా గ్రామానికి పెద్ద సమస్యగా మారింది వీటి పైన అధికారులు దృష్టి పెట్టి వెంటనే పని కొనసాగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 24 : వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రతి ఇంటికి త్రాగునీరు అదే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐ. డి. ఓ. సి కాన్ఫరెన్స్ హాల్ నందు మిషన్ భగీరథ ఈఈ లు, డి.ఈ.లు, ఏఈ లు, మున్సిపల్ కమిషనర్లు , మండల స్థాయి, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ.లు , ఎం.పి. ఓ.ల తో వేసవిలో త్రాగు నీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో త్రాగు నీటి సౌలభ్యత, నీటి సరఫరాపై మిషన్ భగీరథ ఏ. ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు , ఎం.పి.డి.ఓ.లు, ఎం.పి.ఓ.లు,పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల్లో, హ్యాబిటేషన్ లలో త్రాగు నీటి సరఫరా పై వివరాలు అడిగి తెలుసుకున్నారు . వర్ష భావ పరిస్థితుల కారణంగా త్రాగునీటి సమస్య తదితకుండా చూడాలన్నారు. మున్సిపాలిటిల వారీగా ప్రజల అవసరాల మేరకు నీటిని సరఫరా చేయాలన్నారు. అందుకు అవసరమైన బోర్ వెల్ ఫ్లషింగ్, మోటార్ ల మరమ్మత్తులు, పైప్ లైన్ లీకేజీలు వుంటే వేసవిలో ఇబ్బంది రాకుండా రిపేర్ చేపట్టాలని అధికారులకు సూచించారు.

అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూడాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా గ్రామాలలో త్రాగు నీరు సమస్యల వివరాలను అడిగి తెల్సుకున్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగనివ్వొద్దన్నారు. త్రాగునీటి సరఫరాపై పూర్తి వివరాలు సేకరించి సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. మండల, గ్రామ ప్రత్యేక అధికారులు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు,



పంచాయతీ కార్యదర్శులు, ఎం.పి.డి. ఓ.లు,మున్సిపల్ కమిషనర్లతో సమన్వయము చేసుకుంటూ వేసవిలో త్రాగు నీటి సరఫరా సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ ఈఈ భీమేశ్వర్ రావు, డీఈ లు, ఏఈ లు, ఎం.పి.డి. ఓ.లు, మున్సిపల్ కమిషనర్లు , మండల, గ్రామ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ఏసిపిని కలిసి శాలువాతో సన్మానించిన రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపోల్ ఫిబ్రవరి 24 4(ప్రజా జ్యోతి):**

గజ్వేల్ ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన బాలాజీని ఘనంగా రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి భాగన్నగారి రాజిరెడ్డి సాజిద్ మాసాన్ పల్లి రాజు గడ్డమీది దుర్గయ్య హౌస్ ల చక్రపాణి ఏసిపి బాలాజీని సన్మానించి శాలువాతో అభినందనలు తెలిపారు. శనివారం గజ్వేల్ ఏసీపి రాయపోల్ మండల పోలీస్ స్టేషన్ ను వచ్చిన సందర్భంగా ఏసీపి




బాలాజీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గత 20 సంవత్సరాల క్రితం ఉమ్మడి దౌల్తాబాద్ ఎస్సైగా ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఎదుగుతూ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా ఎదగడం చాలా సంతోషం అన్నారు. మ- ంనుముందు ఉన్నత పదవులు చేపట్టి సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలనాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మండల్ అధ్యక్షులు భాగన్నగారి రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కృష్ణారెడ్డి మాసం పల్లి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏసిపి బాలాజీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు

## సాగునీటి కాలువ పనులు ప్రారంభం

**చిన్నకోదూర్ ప్రజాజ్యోతి :**

చిన్నకోదూర్ గ్రామంలో బెల్లంకుంట ప్రాంతం రైతులు పంటలు ఎండిపోతున్నాయి రంగనాయక సాగర్ ఎడమ కాలువ నుండి నీళ్ళు వదిలి పంటలు ఎండిపోకుండా కాపాడాలని 20 రోజులుగా ఇరిగేషన్ అధికారుల



చుట్టు తిరిగిన పట్టించుకోపోగా నిర్లక్ష్యం వహించడంతో రైతులు సాగర్ పంఫౌజ్ వద్ద ధర్నా చేయాలనీ నిర్ణయం తీసుకోవడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు చొరవ తీసుకొని తన స్వంత డబ్బులతో జేసీబీ ఏర్పాటు చేసి కాలువ తీయించి బెల్లంకుంట లోకి నీళ్ళు ఇప్పిస్తానని అందుబాటులో లేకపోవడంతో రైతులతో ఫోన్ ద్వార మాట్లాడి హామీ ఇచ్చి కాలువ పనులు ప్రారంభం చేయడంతో రైతు సంతోషం వ్యక్తిగత చేస్తూ సాగునీటి కోసం స్పందించి పనులు చెపిస్తున్నందుకు హరీష్ రావు కు రైతు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాముని ఉమేష్ చంద్ర, రెడ్డి రాజిరెడ్డి, గోపాల్ రాజేశం, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ఏదుల మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపయ్య, లాలీ, రాగిరి సాయి శ్రీశైలం, మన్నే ఆనంద్, కొలన రఘు వర్మ, అవినాష్, షాట్ రాజు కోరమేన శరత్ బాబు, కుందేలు శరత్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశాలకు ధరకాస్తులు చేసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి 24( ప్రజా జ్యోతి):** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ లో 1వ తరగతి ప్రవేశం కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. అభ్యర్థులు వికారాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలని ఒక కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాకు మొత్తం 02 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ షెడ్యూల్డ్ కులాల



వారి వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రూ. 2 లక్షలకు మించకుండా ఉండాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు 01.06.2017 నుండి 31. 05.2018. మధ్యన జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ధరఖాస్తూ ఫారాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్-10 వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో పొందాలని అన్నారు. పూర్తి చేయబడిన నిర్ణీత ధరకాస్తు పారంను మార్చి 12 లోపు ధ్రువపత్రములతో సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9573859268 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ మండల కార్యవర్గం ఎన్నిక

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :**

డాక్టర్ విశారదన్ మహారాజ్ స్థాపించిన రాష్ట్ర వ్యవస్థాపక పార్టీ అయినా డిఎస్పి పార్టీలో జిల్లా, మండల కమిటీలు వేయడానికి రాష్ట్ర కార్యదర్శి అన్నేల లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు కర్రోళ్ల రవిబాబు మహారాజ్ ఆధ్వర్యంలో ఓటింగ్ ప్రక్రియ ద్వారా శనివారం రోజు మండల కమిటీని నియమించారు. కొండపాక మండల డిఎస్పి పార్టీ అధ్యక్షుడిగా వెలికట్టకు చెందిన దొబ్బ రాజు, ఉపాధ్యక్షులుగా ముత్యాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా పెరుగు అరుణ్ యాదవ్, కోశాధికారిగా ఎర్ర నరేష్, దొమ్మాట రవి, కార్యవర్గ సభ్యులుగా నవీన్, గజ్జల భాస్కర్, నరసింహులు, తాడిచెట్టు చంద్రం లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన కమిటీ అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల కోసం పోరాడుతూ ప్రజాస్వామ్యం పద్ధతిలో నడుచుకుంటామని తెలిపారు.



## పాలకుర్తి బిజేపి మండల అధ్యక్షులు గా దుంపల సంపత్ ముదిరాజ్

పాలకుర్తి, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):– భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన దుంపల సంపత్ ముదిరాజ్ నియమితులయ్యారు. భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దుంపల సంపత్ ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీ లో ఒక సామాన్య కార్యకర్తగా చేరిన నన్ను పార్టీ ఆదరించి కష్టపడే తత్వాన్ని, కృషి ని గుర్తించి పాలకుర్తి పట్టణ అధ్యక్షులు గా



అవకాశం కల్పించిందని తెలిపారు. మండల అధ్యక్షులు గా నాకు పదవిని ఇచ్చి నా భాధ్యత ను పెంచిందని తెలిపారు. పనిచేసే ప్రతీ ఒక్క కార్యకర్తకు అవకాశం కల్పించడం ఒక్క భారతీయ జనతా పార్టీ కె సాధ్యమని అన్నారు. పాలకుర్తి మండల సమస్యలను గుర్తించి ఉ ద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పటిష్టపరిచి అన్ని వర్గాలలో మరింత విస్తరించడానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీకి, జిల్లా, మండల,సీనియర్ నాయకులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం

**మిరుదొడ్డి ప్రజాజ్యోతి :**
మండల కేంద్రమైన మిరుదొడ్డి బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా తోడేటి రాహుల్, మండల



విద్యాశాఖ అధికారిగా పోడేటి సంజయ్, మండల నోడల్ అధికారిగా తోడేటి రోహిత్, స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ నోడల్ అధికారిగా కానుగంటి నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా చినరాయి రుచిత, పియిటి గా బోయిని అరుణాచలం, ఉపాధ్యాయులుగా కానుగంటి మానస, చింతమడక దినేష్, మొగుల్ల రాజు, కానుగంటి చందన దీప్తి, సిద్ధాల లాస్య, జిగురు రూప, బోయిని శివప్రసన్న, జిగురు రేణుక లు వ్యవహరించారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ జాకిర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు జె. ప్రభుదాస్ మండల నోడల్ అధికారి ప్రవీణ్ బాబు , క్లస్టర్ నోడల్ అధికారి ఎస్. వెంకట రామలింగం పాల్గొని విధులు నిర్వహించిన విద్యార్థులకు ప్రశంసా పూర్వకంగా మెడల్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్జ రమేష్ గారు, మరియు ఉపాధ్యాయులు,సి ఆర్ పి బాల్ రాజు, ఏం ఐ స్ కో ఆర్డినేటర్ మహేష్, కంప్యూటర్ ఆపరేటర్ కిష్టయ్య, ఆఫీస్ సబార్డినేటర్ మతీన్, వి.వి కానుగంటి గణేష్ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిబిఎఫ్ నేత పి.శంకర్ కు కర్ణాటక ప్రభుత్వ ఆహ్వానం



**మిరుదొడ్డి ప్రజాజ్యోతి :** దళితుల హక్కుల పరిరక్షణ కు నిరంతరం పాటుపడుతున్న మిరుదొడ్డి మండల పరిధిలోని లింగుపల్లి గ్రామా నికి చెందిన దళిత బహుజమ ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పంపింది. కర్ణాటక రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ హెచ్ సి మహదేవప్ప ఆహ్వానాన్ని పంపించారు. గత రెండు రోజుల గా కర్ణాటక ప్రభుత్వం అధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత రాజ్యాంగం దేశ ఐక్యత సదస్సు కు రావాలని శంకర్ కు అహ్వానం అందింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ బిజెపి రాజ్యాంగాన్ని కాలరాస్తు దేశ ఐక్యతను విచ్చిన్నం చెస్తుందన్నారు. దేశ విభజన విచ్చిన్న శక్తుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకొవాల్సిన అవసరం వుందన్నారు. దేశ ప్రజల ఐక్యతను కాపాడుకొవాల్సిన చారిత్రక అవసరం వుందన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఆహ్వానం అందించడం అనందంగా వుందన్నారు. సందర్భంగా ప్రభుత్వానికి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు

## దిల్ కుష్ నగర్ వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం.

### బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో అనేక సంవత్సరాల నుండి వరద ముంపు సమస్యకు స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ నిర్మాణం ద్వారా శాశ్వత పరిష్కారం లభించనున్నట్టు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఇంజనీరింగ్ అధికారులతో కలిసి బాలానగర్ పరిధిలోని దిల్ ఖుష్ నగర్ లో నూతనంగా చేపట్టిన నాలా అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బస్తీలలో చేపట్టిన అభివృద్ధి పనులతో వాటి రూపు రేఖలు మారిపోయాయన్నారు. తమ బస్తీలలో నిర్మాణా పనులు ఎంతో అభివృద్ధి చెందుతాయని, తాము కలలో కూడా ఊహించలేదని స్థానికులు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రైన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా తుగు చర్యలు తీసుకోవాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ మోసిన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జమీల్, జీహెచ్ఎంసీ డీ ఈహెకేపీ బాలకిషన్, ఏఈ మహమ్మద్ రషీద్ తోపాటు టీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి హమ్మద్ ఖాజా, స్థానిక నాయకులు మహమ్మద్ సలావుద్దీన్, మమ్మద్ ఫరూక్, తదితరులు



పాల్గొన్నారు.

## చారిత్రక పీకేఎల్ పదో సీజన్ కు సర్వం సిద్ధం

### సోమవారం నుంచి నగరంలో ప్లేఆఫ్స్ పోటీలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :**
పన్నెండు వారాల హెూరాహెూరీ పోటీ తర్వాత లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచిన ఆరు జట్లు సోమవారం నుంచి హైదరాబాద్‌లో జరిగే ప్రో కబడ్డీ లీగ్ పదో సీజన్ ప్లే ఆఫ్స్‌లో తలపడేందుకు సిద్ధమయ్యాయని లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి అన్నారు. ఈ మేరకు శనివారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీకేఎల్ పదో సీజన్ చాలా ప్రత్యేకమైనదన్నారు. నాలుగేళ్ల తర్వాత మేం మళ్లీ 12 ఫ్రాంచైజీల సొంత నగరాల్లో తిరిగి మ్యాచ్‌లు నిర్వహించామన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీలోని బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సోమవారం జరిగే రెండు ఎలిమినేటర్ మ్యాచ్‌లతో కబడ్డీ ఫీవర్ భాగ్యనగరాన్ని ఊపేయనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టికలో మూడో స్థానంలో నిలిచిన దబాంగ్ ఢిల్లీ కేసీ ఎలిమినేటర్–1 పోరులో ఆరో స్థానంలో ఉన్న పట్నా పైరేట్స్‌తో తలపడుతుందన్నారు. ఎలిమినేటర్–2లో నాలుగో స్థానంలోని గుజరాత్ జెయింట్స్ ఐదో స్థానం సాధించిన హర్యానా స్టీలర్స్‌తో అమీతుమీ తేల్చుకోనుందని తెలిపారు. ఈ నాలుగు జట్లు ఈనెల 28, బుధవారం జరిగే సెమీ–ఫైనల్స్‌లో చోటు నువ్వానేనా అన్నట్టు తలపడనున్నాయని చెప్పారు. లీగ్ దశలో సత్తా చాటి పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన టేబుల్ టాపర్ పుణెరి పల్టాన్, రెండో స్థానంలోని జైపూర్ పింక్ పాంథర్స్ ఇప్పటికే సెమీ ఫైనల్స్‌లో చేరుకున్నాయన్నారు. ఎలిమినేటర్–1 విజేతతో పుణెరి సెమీస్‌లో పోటీ పడుతుందన్నారు. డిఫెండింగ్ చాంపియన్ జైపూర్ ఎలిమినేటర్–2లో నిలిచిన జట్టుతో తలపడుతుందన్నారు. మార్చి 1 శుక్రవారం మెగా ఫైనల్ జరుగుతుందన్నారు. ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 10 స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో




ప్రత్యక్ష ప్రసారం, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఉచితంగా ప్రసారం అవుతుందన్నారు. సీజన్ టేబుల్ టాపర్ పుణెరి పల్టాన్ కెప్టెన్ అస్లాం ఇనామ్‌దార్ మాట్లాడుతూ ట్రోఫీ నెగ్గుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. డిఫెండింగ్ చాంపియన్ జైపూర్ పింక్ పాంథర్స్ కెప్టెన్ సునీల్ కుమార్ మాట్లాడుతూ తమ జట్టు టైటిల్‌ను కాపాడుకుంటుందనే నమ్మకం తమకు ఉందన్నారు.

## ఆలూరు సబ్ స్టేషన్ ఆపరేటర్ హత్య కేసును చేదించిన పోలీసులు

### నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు.

### సకాలంలో కేసు చేదించిన పోలీసులను అభినందించిన సిపి అవినాష్ మహంతి

**చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):**
ఆలూరు సబ్ స్టేషన్ ఆపరేటర్ హర్యా నాయక్ హత్య కేసును చేవెళ్ల పోలీసులు ఛేదించారు. నిందితులు ఏ 1 బినొద్ తప తండ్రి హరిచంద్ర వయసు 30, ఏ 2 రమేష్ ధమి తండ్రి మన్బదర్ వయసు 28, ఏ 3 సాగర్ మాన్సింగ్ సొందరి తండ్రి మన్సింగ్ వయసు 29, ఏ 4 ఉమేష్ భగవాన్ జి బండరి తండ్రి భగవాంజి వయసు 34. ఏ 1,ఏ 2,ఏ 4 లు ఆలూరు గ్రామంలోని చిను ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో ఫాస్ట్ ఫుడ్ మాస్టర్ గా పనిచేస్తున్న వారి స్నేహితుడు ఏ 3 ని కలవడానికి ఆలూరు గ్రామానికి వచ్చి అందరూ సాగర్ వద్ద పనిచేసి ఆరోజు రాత్రి ఆలూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి ద్వారా రాత్రికి వాళ్ళు నలుగురు సబ్ స్టేషన్ లో పడుకుంటారని మృతుడికి చెప్పించి అక్కడే పడుకున్నారు. 22వ తేదీన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ తెరిచి మధ్యాహ్నా వరకు పనిచేసి వాళ్ళ ఓనర్ లేకపోవడంతో అందరూ కలిసి షాప్ మూసివేసి బయటికి వెళ్లి మద్యం, కల్లు తాగి రాతి 12 గంటల వరకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో ఉన్నారు ఆ తర్వాత పడుకుందామని భావించిన నిందితులు సబ్ స్టేషన్ వెళ్లి ఇక్కడే పడుకుంటామని మృతుని అడగ అందుకు అతడు నిరాకరించాడు. మద్యం మత్తులో ఉన్న నలుగురు నిందితులు మృతుడితో గొడవపడి పక్కనే ఉన్న రాళ్లు మరియు కర్రలతో మృతుడితలపై విచక్షరహితంగా దాడి చేసి అతని తలను చింద్రం చేసి చంపేశారు. నిందితులపై సి ఆర్ నంబర్ 76/2024 యు/ఎస్ 404,302,201అర్/డబ్లు 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించారు. కేసును రాజేంద్రనగర్ జోన్ డిసిపీ శ్రీనివాస్ చేవెళ్ల డివిజన్ ఏసిపి కిషన్ పర్యవేక్షణలో చేవెళ్ల పోలీసులు కేసు చేదించారు. సకాలంలో కేసులు చేదించిన చేవెళ్ల పోలీసులను సిపి అవినాష్ మహంతి అభినందించారు.



## నవీన ఆదర్శ ప్లే%ఽ% హైస్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ!

**కోడంగల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల నవీన ఆదర్శ ప్లే %ఽ% హై స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా , జిల్లా





అధికారులుగా తమ ప్రతిభను కనబరిచారు . జిల్లాకలెక్టర్ తలహా ,డిప్యూటీ కలెక్టర్ గా అభిషేక్ ,డీఈవోగా నీరజ్ ,ఎంఈఓగా ముద్దస్సిర్ , కరస్పాండెంటగా ఆలియా, ఫౌండర్ గా యు శివప్రసాద్ ,చైర్మన్ ఆరు శివప్రసాద్. వైస్ ప్రిన్సిపాలగా రాకేష్. ప్రిన్సిపాల్ గా రాజు, ఉపాధ్యాయులుగా ఫరాసత్. రామ్ చరణ్ ,సెమినా, వెంకటేష్. శివశంకర్, శ్రీహరి. సునీల్ , జస్వంత్,కే చందన ఆమాన్ శివకుమార్. పీఈటీలుగా. శివ కేశవ ప్రకాష్ అజయ్. మొత్తం 30 మంది విద్యార్థులు స్వ పరిపాలనదినోత్సవంలో పాల్గొనీ తమ తమ ప్రతిభని కనబరిచారు. అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య. స్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ వైస్ ప్రిన్సిపాల్ సంతోష, మరియు ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం బయలుదేరిన 150 మంది శివ స్వాములు

**- స్వాములకు పండ్లు మంచినీళ్లు అందజేసిన ముస్లింలు**
**- అందరూ సోదర భావంతో మెలగాలి**
**- తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింలు గురు స్వామి**

**తాండూర్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి:–** శ్రీశైలం మల్లన్నను దర్శించుకునేందుకు తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింలు గురు స్వామి నేతృత్వంలో హన్మాపూర్ గ్రామానికి చెందిన శివ స్వాములు పలువురు గ్రామస్తులతో కలిసి శ్రీశైలం మల్లన్న సన్నిధికి బయలుదేరారు.



శనివారం రోజు తాండూరు పట్టణం నూతన మున్సిపల్ భవనం ముందు పట్టణానికి చెందిన అబ్దుల్ రహీం, అజీజ్ తన కుటుంబ సభ్యులతో స్వాగతం పలికారు. అనంతరం శివ స్వాములకు పండ్లు, మంచినీళ్లు అందజేసి శివ స్వాములకు శాలువా పూలమాలలతో సన్మానించిన ముస్లిం కుటుంబ సభ్యులు అన్ని మతాలు ఒకటే అనే విధంగా చాటిచెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు లొంక నర్సింలు మాట్లాడుతూ శ్రీశైలం మల్లన్న ఆశీస్సుల ఉండడంతోనే గ్రామానికి చెందిన వందమంది భక్తులను ప్రతి ఏటా శ్రీశైలం మల్లన్న సన్నిధికి తన సొంత ఖర్చులతో తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు. మల్లన్న సన్నిధికి ప్రత్యేక బస్సులో తీసుకెళ్లిన భక్తులతో పాటు శివ స్వాములకు కావలసిన అన్ని సౌకర్యాలు తానే కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది కార్యక్రమంలో గ్రామానికి లొంక రాములు, అల్లాపూర్ రమేష్, లొంక చిన్న నర్సిములు, దస్తప్ప, కవిందర్, ప్రవీణ్, అశోక్, బల్వంత్, బాల్ రాజ్, గ్రామ పెద్దలు మహిళలు శివ స్వాములు ఉన్నారు.

## ఏడిబి బ్యాంకు మేనేజర్ నోటి దురుసు....

### నేనేంటో మీకు తెలియదు... పాస్ బుక్కులు ఇవ్వండి... పొలాన్ని అమ్ముకొని బ్యాంకు లోన్ కట్టుకుంటా...

**పరిగి, ఫిబ్రవరి 24: (ప్రజా జ్యోతి)**
వికారాబాద్ జిల్లా, పరిగి మండలం సయ్యద్ పల్లి గ్రామంలో ఏడిబి బ్యాంకు మేనేజర్ నోటి దురుసు ప్రదర్శించారు. 2008, 10 సంవత్సరాలలో గేదెల కోసం, బోర్స్ కోసం వ్యవసాయ పరికరాల కోసం తీసుకున్న రుణాలు వసూలు చేసే క్రమంలో మేనేజర్ ఇష్టానుసారంగా మాట్లాడారు. నిబంధనల ప్రకారం నోటీసు ఇచ్చిన తర్వాత రికవరీ చేయాల్సి ఉండగా... అంతా నా ఇష్టం అవేమీ నాకు అవసరం లేదు అన్నట్లు బ్యాంకు మేనేజర్ప్రవర్తించారు. చిటికలు



వేసుకుంటూ నా సంగతి మీకు తెలియదు... నేనేంటో మీకు తెలియదు మీ పాస్ బుక్కులు ఇవ్వండి పొలాన్ని అమ్ముకొని బ్యాంకు లోన్ కట్టుకుంటా.. మీ దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ గ్రామస్తులను బెదిరిస్తున్న వైనం సయ్యద్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. దీనికి తోడు మేనేజర్ తో కలిసి ప్రజలతో ఇష్టానుసారంగా మాట్లాడుతూ రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్న మినీ బ్యాంకు నడిపే ఓ కాంగ్రెస్ నేత పై కూడ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. బ్యాంకు మేనేజర్ అలాగే కాంగ్రెస్ నేత తీరుపై గ్రామస్తులు ఆగ్రహము వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల 26 వ వార్షికోత్సవం

**వార్షికోత్సవంలో తల్లిదండ్రులకు పాద సేవ చేసిన విద్యార్థులు::**
**ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి ::**

**కొడంగల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి న్యూస్ ::**





కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల లో 26వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ తమ తల్లిదండ్రులకు పాద సేవ చేసి పాదాభివందనాలు గావించారు. అనంతరం ఉత్సాహంగా ఉల్లాసంగా ఆటపాటలతో అలరించారు. వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మసలుకోవాలని పెద్దలపట్ల,తల్లిదండ్రుల పట్ల గురువులతో గౌరవంగా ఉండాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని , చదువుకున్న పాఠశాలని చదువు చెప్పిన ఉపాధ్యాయులని మరవకూడదని , నేటి బాలలే రేపటి పౌరులుగా ఊరి కోసం రాష్ట్రం కోసం దేశం కోసం మంచి జరగాడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, విద్యార్థులకు సూచించారు అనంతరం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ బాబు ఉపాధ్యాయ బృందం తో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం గావించారు ఉపాధ్యాయులు నరేష్ , లక్ష్మణ్ , తదితర ఉపాధ్యాయులు , మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కలప తరలిస్తున్న లారీ సీజ్,

**ధారూర్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**
అక్రమంగా కలపను తరలిస్తున్న లారీని పట్టుకొని సీజ్ చేసి డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం నాడు తెల్లవారుజామున కోట్ పల్లి ఎక్స్ రోడ్డులో



విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి అనుమాన స్పదంగా తాండూర్ వైపు నుండి వస్తున్న లారీని తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా కలపను తరలిస్తున్న లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.
గ్రామాలలో పంట పొలాల వద్ద అలాగే అడవిలో చెట్లను నరికి అక్రమంగా తరలిస్తున్న ఫారెస్ట్ అధికారులు ఏం చేస్తున్నారని మండల కేంద్రంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఉన్న ఏం లాభం అని ఫారెస్ట్ అధికారులను ప్రజలు విమర్శిస్తున్నారు.

## జడ్పి భవన నిర్మాణ పనులు వేగవంతం చేయండి

### – అధికారులను ఆదేశించిన జెడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):**
జెడ్పి భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి






చేయాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ పట్నం సునీతా రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ నూతన భవన నిర్మాణపనులను శనివారం జడ్పి చైర్ పర్సన్ పరిశీలించారు. అంతకు ముందు జడ్పి కార్యాలయంలో ఇంజనీర్లతో సమావేశమై నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 60 శాతం పనులు పూర్తయినట్లు ఈఈ ఉమేష్ చైర్ పర్సన్ కు వివరించారు. గ్రౌండ్ ఫ్లోర్ పనులు మరో పది రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. అంతకు ముందు జడ్పి నూతన భవనం ప్లానింగ్ నమూనాను సునీతారెడ్డి రిలీజ్ చేశారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ సుధీర్, ఇతర అధికారులు ఉన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

## – జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్

**హైదరాబాద్, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం వికారాబాద్ పట్టణ పరిధిలోని



మణికంఠ నగర్ లో ఆంజనేయ స్వామి మందిరం మొదటి వార్షికోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమానికి హాజరైన ఆనంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అనంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైల్వార్ గ్రామాన్నిసందర్శించిన స్పెషల్ ఆఫీసర్ తహశీల్దార్ వెంకటేశం

**బషీరాబాద్ ఫిబ్రవరి24( ప్రజా జ్యోతి):** మైల్వార్ గ్రామాన్ని శనివారం రోజు స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ వెంకటేశం క్రీడా ప్రాంగణం, వైకుంఠ దామము, డంపింగ్ యార్డ్ నర్సరీ, సందర్శించి గ్రామపంచాయతీ రికార్డ్స్ లను పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంలో స్పెషల్ ఆఫీసర్



తాసిల్దార్ వెంకటేశం మాట్లాడుతూ, మురుగు కాలువలను శుభ్రం ఉండాలి వేసవిలో మంచి నీటి కొరత రాకుండా చూడాలని, గ్రామీణ ఉపాధి పథకం మంజూరైన పనులు ప్రతి ఒక్కరితో చేయించాలని అన్నారు, వైకుంఠ దామము క్రీడ ప్రాంగణం ,నర్సరీ మొక్కలు డంపింగ్ యార్డ్ వాటిని సక్రమంగా చూసుకోవాలని పేర్కొన్నారు, మరియు, గ్రామాలలో అభివృద్ధి విషయంలో ఎటువంటి సమస్య రాకుండా చూడాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్, విలేజ్ సెక్రెటరీ, తదితరులు పాల్గొన్నారు.

## దారికి అడ్డంగా కాలువ తవ్విన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

– పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి): గత 40 సంవత్సరాలుగా పంట పొలాలకు వెళ్లే దారిని మూసి వేస్తూ అడ్డంగా కాలువ తీసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు శనివారం నవాబుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సమీప పంట పొలాల రైతులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... సిద్ధలూరు గ్రామానికి



చెందిన చౌలపల్లి పోచమ్మ, శివమ్మలకు నవాబుపేట మండల పరిధిలోని పూలపల్లి గ్రామ శివారులో సాగు భూములు ఉన్నాయి. 40 సంవత్సరాలుగా ఆ పంట పొలాలకు వెళ్తున్న దారిని అదే గ్రామానికి చెందిన చెలక పెంటారెడ్డి, సుదర్శన్ రెడ్డిలు జెసిబి తో దారికి అడ్డంగా కాలువ తవ్వి పొలాలకు వెళ్లే రైతులకు ఆటంకం కలిగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమీపంలో ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రైతులకు దారినిస్తూ దళిత రైతులకు మాత్రం ఆ దారి గుండా వెళ్లకుండా ఆటంకం కలిగిస్తున్నారని తెలిపారు. అధికారులు స్పందించి దళిత రైతులకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం....

ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది.
కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువుల అన్యాక్రాంతం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన ఉందని, శేరిలింగంపల్లి



నియోజకవర్గం ప్రతి డివిజన్ అభివృద్దే ధ్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. శనివారం అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని శంశిగూడా, సాయి చరణ్ కాలనీ, శ్రీరాం నగర్,కృష్ణ వేణి కాలనీ,సాయి ప్రశాంత్ నగర్ కాలనీ ఇంద్రహిల్స్ లో నెలకొన్న వాటర్, డ్రైనేజ్, రోడ్, వీధి స్తంభాల సమస్యలపై స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రశాంతి,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, నాయకులు మనెపల్లి సాంబశివరావు, ప్రభాకర్, రూబెన్, గోపాల్, లింగం, సంగారెడ్డి, సుధాకర్,సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## మార్చి 1న థింకింక్‌పిక్చర్స్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్ల సమావేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ వినోద పరిశ్రమలో ప్రముఖ సంస్థ ఐన థింకింక్‌పిక్చర్స్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ల బోర్డు సమావేశం మార్చి 1న నిర్వహించనున్నట్లు థింకింక్‌పిక్చర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ విమల్ కుమార్ లాహోటి శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూఏఈలో వీఎఫ్ఎక్స్, ఓటీటీ ప్లాట్‌ఫామ్ కంపెనీని ప్రారంభించడంతో కంపెనీ అంతర్జాతీయ కార్యకలాపాలకు పరిధిని విస్తరించిందన్నారు. రెగ్యులేటరీ ఆమోదాలు, వాటాదారుల ఆమోదానికి లోబడి బోనస్ షేర్లు, స్టాక్ స్ప్లిట్‌ను పరిగణనలోకి తీసుకుని ఆమోదించడానికి ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## అయోధ్య రామ మందిరాన్ని దర్శించుకోవడానికి వెళ్తున్న పాపిరెడ్డి నగర్ వాసులు...

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ నగర్ నుండి



అయోధ్యకు బయలుదేరిన గడ్డం రాజేశ్వర్ రెడ్డి,దొడ్ల రామిరెడ్డి, వంగూరు శరత్ రెడ్డి, అనంతరాములు, కర్ర తిరుపతిరెడ్డి, నగేష్, దశరథ్ సురేష్ ,జగన్మోహన్ రెడ్డి లు వీరాంజనేయ స్వామి ఆలయం నుండి బయలుదేరారు. రామమందిరాన్ని దర్శించుకోవడానికి వెళుతున్న ప్రతి దంపతులకు పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# గంజాయి కలిగిన ఇద్దరు అరెస్ట్

## 200 గ్రాముల గంజాయి స్వాధీనం

**మొయినాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని అజీజ్ నగర్ గేట్ సమీపంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గరలో గంజాయి అమ్ముతున్నట్లు అందిన సమాచారంతో మొయినాబాద్ పోలీసులు వెళ్లి ఇద్దరినీ పట్టుకుని 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ ప్రదేశానికి వెళ్లి చూడగా ఇద్దరు వ్యక్తులు మమల్ని చూసి ద్విచక్ర వాహనముపై పారిపోవడానికి ప్రయత్నించగా, వెంబడించి పట్టుకుని తనిఖీ చేయగా గంజాయి దొరికింది. ద్విచక్ర వాహనం ట్యాంక్ కవర్ లో ఉన్న తెల్లని ప్లాస్టిక్ కవర్ ని తీసి చూడగా ఆ కవర్ లో చిన్న చిన్న 5 ప్లాస్టిక్ కవర్లు ఉన్నాయి. వాటిని కట్ చేసి చూడగా అందులో ఒక్కొకటి 40 గ్రాములు ఉన్న మొత్తం 5 కవర్లు కలిసి 200 గ్రాములు గంజాయి దొరికింది. ఆ గంజాయితోపాటు మొబైల్ ఫోన్, ద్విచక్ర వాహనము స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# ఘనంగా ఆంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన గొట్టిముక్కల వెంకటేశ్వర రావు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్, పాపారాయుడు నగర్ లోని సంజీవ ఆంజనేయ స్వామి ప్రథమ



వార్షికోత్సవం సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ఆంజనేయ స్వామి పూజలో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్జనపల్లి దామోదర్ రావు, ఆలయ కమిటీ అధ్యక్షులు చౌదరి వెంకట రావు, నర్సింగ్ రావు, మునగాల ఉదయ్ రావు, దేవేందర్ రావు, భాస్కర్ రెడ్డి, కిరణ్ రావు, అరుణ్, కిషన్ రావు, భాస్కర్ రావు పాల్గొన్నారు.

## ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ సంక్షంలో పలువురు బిఆర్ఎస్ నాయకుల చేరిక

**బాలానగర్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** గాంధీ భవన్ లో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్నీ గుప్తా సమక్షంలో కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్, ఏ బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి



ఆధ్వర్యంలో మూసాపేట మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్ మాజీ టౌన్ కాంగ్రెస్ నాయకులు కర్కా పెంటయ్య, మాజీ కౌన్సిలర్ తూము ఎల్లా రావు, కార్మిక నాయకులు కర్కా నాగరాజు లను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తు పార్టీ సీనియర్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి, బుచ్చి బాబు, శ్రీనివాస్ రెడ్డి, పాండు ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, ప్రోటోకాల్ సూరజ్ తివారి, సోషల్ మీడియా సంతోష్ కుమార్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి పాపారాయుడు నగర్ లో గల శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవంలో శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానంమేరకు శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతా రామచంద్రస్వామి వార్ల కళ్యాణంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ శశాంక్, సిపి అవినాష్ మహంతి.

**చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలలో రెండు గ్యాలరీ పథకాలను కాంగ్రెస్ పార్టీకి సెంటిమెంట్ చేవెళ్ల నుంచి ప్రారంభించాలని ఉద్దేశంతో ఫిబ్రవరి 27 న చేవెళ్ల లో ఫరా





కాలేజ్ లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి సీఎం సభ స్థలాన్ని వేరువేరుగా పరిశీలించారు.
సభ నేపథ్యంలో కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. సిపి అవినాష్ మహంతి పోలిసులకు ఎలాంటి అవాయింఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు సభకు వచ్చే వాహనాలకు పార్కింగ్, రూట్ మ్యాప్ సభ నిర్వహణపై అధికారులతో చర్చించారు.
ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్, చేవెళ్ల డివిజన్ ఏసిపి కిషన్, ఆర్డీవో సాయిరాం, సీఐ లక్ష్మారెడ్డి రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## డాక్టర్ మల్లు రవికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

**(ప్రజా జ్యోతి ఫిబ్రవరి24/ తలకొండపల్లి):**
నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



కల్వకుర్తిలోని కెసిఆర్ గార్డెన్లో పాల్గొని వెల్జాల్ శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి గౌరవ శ్రీ డాక్టర్ మల్లు రవినీ ఆహ్వా నించిన వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఏ మధుసూదన్ రెడ్డి వెల్జాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్,నర్సింలు, అజీజ్,ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గొర్రెలకు బొబ్బ రోగ నివారణ టీకాలు వేయించాలి

### కొత్తూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ స్ఫూర్తి

**కొత్తూరు ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**
గొర్రెలకు బొబ్బ రోగ నివారణ టీకాలు వేయించాలి అని మండల పశువైద్యాధికారి డాక్టర్ స్ఫూర్తి అన్నారు. కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ స్ఫూర్తి ఆధ్వర్యంలో 500 గొర్రెలకు బొబ్బ రోగం నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీలత,రవి,గొర్రెల పెంపక దారులు తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృదే ధ్యేయంగా పనిచేస్తాం:వి.జగదీశ్వర్ గౌడ్

### ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు,చెరువుల అన్యాక్రాంతం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి డివిజన్ అభివృదే ధ్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తాం అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని శంశిగుడా,సాయి చరణ్ కాలనీ ,శ్రీరాం నగర్,కృష్ణ వేణి కాలనీ,సాయి ప్రశాంత్ నగర్ కాలనీ ఇంద్రహిల్స్ లో నెలకొన్న వాటర్, డ్రైనేజ్, రోడ్,వీధి స్తంభాల సమస్యలపై స్థానిక నాయకులు,ప్రజలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రశాంతి,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,నాయకులు మనెపల్లి సాంబశివరావు,ప్రభాకర్,రూబెన్ గోపాల్,లింగం,సంగారెడ్డి, సుధాకర్,సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## షాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**షాబాద్ ప్రజాజ్యోతి ప్రతినిధి (24.02.2024)....**
ఈ రోజు ఇంటర్ నేషనల్ స్కూల్ విద్యార్థులు, ఎల్గాంటి కవిత మధుసూదన్ రెడ్డి





సహకారంతో ఈ మెడికల్ శిబిరం నిర్వహించారు. కంటి చూపు ,క్యాన్సర్ , టోటల్ బాడీ చెకప్ లాంటివి నిర్వహించారు ఉచిత స్కానింగ్,టాబ్లెట్స్ కల్పించడం జర్గింది . టీపీసీసీ ప్రధాన కరియదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి గారి కుమారుడు అలుగంటి అభిరామ్ రెడ్డి అలుగంటి శ్రీజిత్ రెడ్డి ,ఎంఎన్జే క్యాన్సర్ డిపార్ట్మెంట్ వారు మరియు డాక్టర్ దామోదర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ పి శ్రీనివాస్, ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ విదర్థులు, ఉపధ్యాయులు, తౌసీఫ్ , శ్రీనివాస్ ,రఫీక్, దయాకర్ (స్నేతులు )రిషబ్,ప్రభాకర్ , ధీరజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఫుట్ పాత్ రోడ్డు కు పరిష్కారం చూపిన ట్రాఫిక్ సీఐ రఘువీర్ రెడ్డి

**నాగారం మున్సిపాలిటీ ,ప్రజా జ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 24 :**
నాగారం మున్సిపాలిటీ లోని రాంపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఫుట్ పాత్ సమస్యలకు పరిష్కారం చూపిన ట్రాఫిక్ సిఐ రఘువీరారెడ్డి. గతంలో కీసర పోలీస్ స్టేషన్






సిఐ గా విధులను నిర్వర్తించిన అనుబంధంతో నాగారం మున్సిపల్ సమస్య కి స్పందించారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి క్రాస్ రోడ్ వద్ద ఫుట్ పాత్ రోడ్డు పాడైపోవడంతో పాదాచారులు, వాహనాదారులు పడుతున్న అవస్థలను గుర్తించిన కుషాయిగూడ ట్రాఫిక్ సిఐ రఘువీర్ రెడ్డి తన స్వంత నిధుల వెచ్చించి తనతోటి సిబ్బందితో రెడీ మిక్స్ తెప్పించి ఫుట్ పాత్ రోడ్డు వేయించడం జరిగింది. సహకరించిన చి.రవిచంద్ర, శశాంక్ రెడ్డి, ఈ విషయంపై నాగారం మున్సిపల్ స్థానిక ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది చూసిసైనా మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు మిగత సమస్యల మిద స్పందించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## నూతన తహసిల్దార్ ని సన్మానించిన సిపిఐ నాయకులు

**నారాయణ్ ఖేడ్ 24 ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):**
సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ మండల తహసిల్దార్ గా బదిలీ పై వచ్చిన భాస్కర్ ను సిపిఐ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా



సిపిఐ జిల్లా నాయకులు ఆనంద్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. వెనుకబడిన నారాయణఖేడ్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అనుదీప్ మరియు సిపిఐ నాయకులు చిరంజీవి,అశోక్,లింగం,ఇసాక్,యాదవ రావు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు, రథోత్సవం, అన్నదానం

**యాచారం, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** భక్తుల పాలిట కొంగు బంగారంగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి.



మండలంలోని తక్కల్లపల్లి కొత్తపల్లి పరిధిలో నెలకొన్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపై నెలకొన్న గోదాదేవి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ కమిటీ నిర్వాహకులు మాజీ సర్పంచ్ కట్టెకొమ్ముల నారాయణరెడ్డి, సాయిరాం, సింహాద్రి ఆధ్వర్యంలో వేద పండితులు ప్రవీణ్ శర్మ, సుధాకర్ శర్మ సామూహిక సత్యనారాయణ వ్రతాలు, రథోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల నేపథ్యంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు ప్రజలు స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పాల్గొన్న భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
ఉత్సవాల్లో ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీటీసీ సుమతమ్మ లోహిత్ రెడ్డి, పొద్దుటూరి రవీందర్, భక్తుల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

ఆదివారం 26-02-2024

## మృతుల కుటుంబాలకు అవినాష్ రెడ్డి ఆర్థిక సహాయం

**షాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి(24.02.2024)...**
రెండు వేరు వేరు సంఘటనలో మృత్యువాత పాలైన నిరుపేద రైతు కుటుంబాలకు షాబాద్ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆర్థిక సహాయం ఇచ్చి బాసటగా నిలిచారు. వివరాలలోకి వెళితే షాబాద్ మండలం అప్పారెడ్డి గూడ గ్రామానికి చెందిన కందివనం సత్యం గతవారం అనారోగ్య పరిస్థితులతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని సందర్శించిన %ఓజ్ఞ్%% పట్నం అవినాష్ రెడ్డి బాధితుడు సత్యం భార్య



లత, కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 20,000 ఆర్థిక సాయం అందజేశారు. అవసరమైన సహాయ సహకారాలను ఆ కుటుంబానికి కల్పిస్తూ అండగా నిలుస్తామని అవినాష్ రెడ్డి చెప్పారు. అలాగే మండలంలోని చర్లగూడ గ్రామానికి చెందిన కొత్తమాల సత్తయ్య గురువారం రాత్రి హటాన్ మరణానికి గురయ్యాడు. సమాచారం తెలిసిన జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి చర్లగూడ గ్రామాన్ని కూడా సందర్శించి సత్తయ్య భార్య లక్ష్మి,కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. సత్య కుటుంబానికి తాను అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. రెండు కుటుంబాలకు చెందిన బాధితులు రైతులు కావడంతో వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి వారికి రైతుబంధు అందేలా చూడాలని ఆదేశించారు. అప్ప రెడ్డి గూడా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, చల్లగూడ సర్పంచ్ కౌకుంట్ల పుష్పమ్మ, ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి, నాయకులు రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ,రామచంద్రయ్య,జగ్గారెడ్డి,గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ క్యాంపస్ అంబాసిడర్లకు ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమం

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):**
ప్రతి ఒక్క విద్యార్థి ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుసుకుని,ఎన్నికల్లో దాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్వీప్ నోడల్ అధికారి రామమహేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాలతో విద్యార్థుల్లో ఓటు హక్కు



ప్రాధాన్యతను తెలియజేసేందుకు స్వీప్ క్యాంపస్ అంబాసిడర్స్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులకు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఇంటర్,డిగ్రీ కాలేజీ నుంచి ఇద్దరు విద్యార్థులను క్యాంపస్ అంబాసిడర్లుగా ఎంపిక చేసి వారికి ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఇక్కడ అవగాహన పొందిన క్యాంపస్ అంబాసిడర్లు తిరిగి వారి కళాశాలల్లోని విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేస్తారని రామ మహేశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి,డీసీపీవో రాంబాబు, డీహెచ్ఈడబ్ల్యూవో భాస్కర్,తహసీల్దార్ యాదగిరి,ఈడీఎం తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకుల మండలం ఎస్సీ సెల్ అధ్యక్షునిగా హనుమంతు నియామకం

**దేవరకద్ర, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)**
అడ్డాకుల మండలం ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మునగాల హనుమంతును నియమించారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధు-సూదన్ రెడ్డి శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజా మైనుద్దీన్, నిరంజన్ గోరి, రాజశేఖర్ రెడ్డి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నపిల్లల్ని అమ్ముతున్న గ్యాంగ్ ని పట్టుకున్న ఎస్ఓటీ మల్కాజిగిరి జోన్ పోలీసులు

### అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదు...
### చిన్నపిల్లల్ని ఎవరైనా విక్రయిస్తే చట్టపరంగా శిక్ష తప్పదు...
### మల్కాజ్గిరి ఎస్ఓటి పోలీసుల హెచ్చరిక...

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 24:**
విశ్వాసనీయ సమాచారం మేరకు శనివారం మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు మరియు శిశు సంక్షేమ శాఖ జాయింట్ ఆపరేషన్ లో బాగంగా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపాలిటీ అహ్మద్గూడ చౌరస్తా దగ్గర 4 నేలల మగ శిశువుని ప్రసన్న, లక్ష్మి అను మహిళలు చిన్న పిల్లలను అమ్మే గ్యాంగ్ కు సంబంధించిన సనా, ఎఫ్సిబా అను మహిళల ద్వారా సంతానం లేని వారికి విక్రయిస్తుండగా ఎస్ఓటీ పోలీసులు చాకచక్యంగా పట్టుకుని కీసర పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.వివరాలలోకి వెళితే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో ని అహ్మద్గూడ గ్రామంలో వలసవచ్చిన ఎఫ్సిబా కొంత కాలంగాగుట్టు చప్పుడు కాకుండా ఒక ఇంటి లో అక్రమ సంపాదన కొరకు చిన్న పిల్లలను అమ్మే వ్యాపారం చేస్తుంది. పక్కా సమాచారంతో చిన్నపిల్లలను అమ్ముతున్నారని రావడంతో, కీసర పోలీస్, ఎస్ ఓ టి పోలీస్ మల్కాజ్గిరి జోన్ మరియు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆఫీసర్ మేడ్చల్ మల్కాజ్గిరి డిస్ట్రిక్ట్ వారితో కలిసి సంయుక్తంగా ప్లాట్ నెం 18, ఆర్ జి కె కాలనీ, అహ్మద్గూడ, కీసర మండలం, మేడ్చల్ డిస్ట్రిక్ట్ లో రీస్కు ఆపరేషన్ చెయ్యగా, అక్కడ యాదవవాడ, నంద్యాల ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కి చెందిన మీసాల



ప్రసన్న అను మహిళ తన కొడుకు వెంకట్ లోకేష్ వయస్సు 04 నెలలు ను డబ్బుల కొరకు తన అత్త బాలనరసమ్మ అలియాస్ లక్ష్మీ, హెపసిబా, సనా, భాను కుమార్, మీసాల ప్రహ్లాద మరియు హెపసిబా అనే మహిళల ద్వారా అహ్మద్గూడ లో హెపసిబా ఇంటి కి వచ్చి తన కొడుకు వెంకట లోకేష్ ని 4,50,000/- రూపాయలకు అమ్ముటకి ఎదురుచూస్తుండగా, వారిని కీసర పోలీస్, ఎస్ ఓ టి మల్కాజ్గిరి జోన్ వారు పట్టుకొని, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆఫీసర్ మేడ్చల్ మల్కాజ్గిరి డిస్ట్రిక్ట్ ఇచ్చిన పిర్యాదు మేరకు 132 /2024 %ఖ/ం% 370 ఆర్/ డబ్ల్యూ 34 ఐపిసి మరియు సెక్షన్ 81 ఆఫ్ జువైనల్ జస్టిస్ ఆక్ట్ క్రింద ఒక కేసు నమోదు వారిని అరెస్ట్ చేయడం జరిగింది. అలాగే రీస్కు చేసిన వెంకట లోకేష్ అను బేబీ బాయ్ ని శిశువిహార్ కి హైదరాబాద్ కి పంపించడం జరిగింది. చిన్నపిల్లల్ని ఎవరైనా విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని ప్రతి పౌరునికి బాధ్యత విధిగా ఉండాలని పోలీసులు మీడియా ద్వారా యువతకి సందేశాన్ని అందించారు.

# సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు

### వ్యాస రచన పోటీలో మెరిసిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**చేవెళ్ల ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని చేవెళ్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ టేనవతి,సత్యసాయి సేవా సమితి, గోపాల చారి, కన్వీనర్ రామ గౌడ్ అన్నారు.సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.స్కూల్ లెవెల్ లో టైం వేస్ట్ ఇస్ లైఫ్ వేస్ట్ మరియు కాలేజీ లెవెల్లో ప్లాంట్ ఏ ట్రీ టు మేక్ యువర్ ప్లానెట్ సేఫర్ అనే రెండు అంశాల పైన వ్యాసరచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పోటీలో భాగంగా జిల్లా లెవెల్ లో చేవెళ్ల మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు,పదవ తరగతి చదువుతున్న చైతన్య, ఇంటర్మీడియట్ విద్యార్థి,శృతి, సిరి చందన మొదటి బహుమతులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని వృథా చేయవద్దని సమయం వృథా చేయడం వల్ల జీవితాలు ఆగమైపోతాయన్నారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవ సమితి బృందం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**
మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలోని కాకతీయుల కాలంలో నిర్మించినటువంటి శ్రీ తుంబులేశ్వర స్వామి వారి ఉత్సవాలలో భాగంగా నాలుగవ



రోజు శనివారం మాఘ శుద్ధ పౌర్ణమి రోజున ఉదయం రుద్రా అభిషేకం పుష్పార్చన, బిల్వార్చన, అన్నపూజ మరియు రథోత్సవం వ్యూహ వచనము కలశ స్థాపన శకట ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.
ఈరోజు శివపార్వతుల కళ్యాణ ఉత్సవములలో భాగంగా శివపార్వతుల విగ్రహాలను వేద పండితులచే పల్లకి సేవలో తీసుకువచ్చి కల్యాణ వేదికపై పార్వతీ పరమేశ్వరులను ఆశీనులను చేసి అనంతరం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా వేదమంత్రాలచే నిర్వహించడం జరిగింది.
అనంతరం గ్రామానికి చెందిన జ్ఞానాజీగారి రామచందర్ సతీష్ అన్నదానం కార్యక్రమం చేపట్టారు. భజన సంకీర్తలతో ఆలయం భక్తులకు కనువిందు చేశాయి.



ఈ కల్యాణోత్సవంలో ఆలయ పూజారి శ్రీ రవి కోటి వైద్య రామశర్మ గ్రామ మాజి సర్పంచ్ బోయిని నారాయణ ఆలయ కమిటీ సభ్యులు రాజ్ కుమార్ ,బూమిరెడ్డి, రాములు, సాయిలు, నర్సింలు, యోగేందర్ ,మల్లేశం, రాఘవేందర్ ,లక్ష్మణ్ , వెంకట్, మల్లేశం, కృష్ణ , రవి ,వెంకట్, రెడ్డి ,కృష్ణమూర్తి ,సాయిగౌడ్, వెంకట్ గౌడ్ ,ప్రకాశ్ ,సంగయ్య, మరియు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐదు టిప్పర్ లారీల పట్టివేత...

**మనోహరబాద్ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి )** ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా శుక్రవారం, అర్ధరాత్రి మట్టిని తరలిస్తున్న 5 టిప్పర్ లారీ లను స్వాధీనం చేసుకుని కేసు చేసినట్టు తహశీల్దార్ చంద్ర శేకర్ రెడ్డి తెలిపారు.మండల పరిధిలోని కుచారం నుండి కళ్ళకల్ పరిశ్రమల కు అక్రమంగా మట్టిని తరలిస్తున్నరు.అన్న నమ్మదగిన సమాచారం మేరకు గత రాత్రి గస్తీ నిర్వహించి లారీ లను స్వాధీనం చేసుకున్నట్టు తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు.



## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

### ఆవుల రాజిరెడ్డి,నవీన్ గుప్తా,

**శివంపేట ప్రజాజ్యోతి:** ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్త



అన్నారు,శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గౌరీ శంకర్ మనమరాలు రిషిత అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆవుల రాజిరెడ్డి,నవీన్ గుప్తా తో కలిసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతల కరుణాకర్ రెడ్డి,వెల్దుర్తి ఎంపీపీ నరేందర్ రెడ్డి,మాజీ జడ్పిటిసిలు కమలాపూల్ సింగ్,లక్ష్మీకాంతం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గడ్డమీద కృష్ణ గౌడ్,కమలయ్య గారి వెంకటేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,దేవన బోయిన కృష్ణ,లస్కరి ఆంజనేయులు,వంజరి నాగభూషణం,ఒర్రె మల్లేష్ యాదవ్,సోను,సరిగారి నారాయణ, ముద్దగాళ్ల ముత్యాలు,శేషని మల్లేష్,పిఎన్జి యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ గ్రామంలో గంగా మాత విగ్ర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఆవుల రాజిరెడ్డి

**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో గంగా మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,ఈ కార్యక్రమంలో కర్ణాకర్ రెడ్డి,వరాల గణేష్,గౌరీశంకర్, కే,వెంకటేష్,భరత్, తిమ్మాపూర్ గ్రామం యాదవ సంఘం సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ప్రముఖులకు భగలాముఖి అమ్మవారి వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

**శివంపేట ప్రజాజ్యోతి:** దేశంలో ఎక్కడ లేనివిధంగా శివంపేట మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ భగలాముఖి అమ్మవారి మొదటి వార్షికోత్సవ వేడుకలకు ఘనంగా ఘనంగా ముస్తాఫ్ చేయడం జరుగుతుంది అలాగే అమ్మవారి మొదటి వార్షికోత్సవ వేడుకలకు పలువురి ప్రముఖులకు ఆహ్వాన పత్రికలో అందజేశారు అందులో మంత్రివర్యులు దామోద్ రాజనర్సింహ, బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, ప్రముఖ సంఘ సేవకులు చాగండ్ల నరేంద్రనాథ్, నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,నీలం మధుపలువురు రాజకీయ నాయకులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,బసంపల్లి రామా గౌడ్,రాజంపేట వెంకటేష్,బాసంపల్లి పోచ గౌడ్, ముదిగల లక్ష్మీ నరసయ్య, వంజరి కొండల్,నాగరాజు గౌడ్,తదితరులు ఉన్నారు



# భక్తులతో కిటకిటలాడిన బగలాముఖీ శక్తిపీఠం

### పౌర్ణమి పర్వదిన సందర్బం.. అమ్మవారికి మహామంత్ర హోవనము

**శివంపేట ప్రజాజ్యోతి:** తనను నమ్ముకున్న భక్తులకు ఎలాంటి అవరోదాలు కలగకుండా,తనను కొలిచే భక్తులకు ఎల్లప్పుడు రక్షణగా నిలిచే శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠం లో పౌర్ణమి సందర్బంగా శనివారం భక్తులతో



కిటకిటలాడింది. బగలాముఖీ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండే అమ్మవారికి విశేష పూజలు, మహాపూజలు నిర్వహించడం జరిగినది.

పీతవర్ణ పుష్పాలతో విశేషంగా అలంకరించి,హరిద్రార్చన,అభిషేకం, మంత్రపుష్పం,మంగళహారతి, వివిధ ఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. ధ్యాన మందిరంలో అమ్మవారికి మహామంత్ర హోవనము ప్రత్యేక పూజల అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో గల ధ్యాన మందిరంలో అమ్మవారికి మహామంత్ర హోవనము,మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించడం జరిగినద. పౌర్ణమి పర్వదినం కావడంతో తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,మహారాష్ట్ర నుండి అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శనభాగ్యం పొందగా,అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ప్రతి పౌర్ణమి శనివారం రోజున బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారి దర్శనానికి



విచ్చేసిన భక్తులందరికి స్వర్గీయ పెద్దగోని లింగ గౌడ్. అంజమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు భగలాముఖి ట్రస్టు సభ్యులు హైకోర్టు సీనియర్ న్యాయవాది ప్రముఖ సంఘ సేవకులు జిన్నారం శివకుమార్ గౌడ్. రమాదేవి స్వంత డబ్బులతో భగలాముఖి భగలాముఖి ఆలయానికి వచ్చి భక్తులకు ప్రతి పౌర్ణమి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారికి నిర్వహించిన మహామంత్ర హోవనములో శివంపేట మాజీ సర్పంచ్ పబ్బ రమేష్ గుప్తా సరూప జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,ప్రసాద్ ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగౌని సూర్యం కుమార్ గౌడ్, శక్తిపీఠం ప్రధానఅర్చకులు సంతోష్ కుమార్ శర్మ,సత్యనారాయణ గౌడ్. కొడకంచి వీరస్వామి గౌడ్. బ్రహ్మచారి, కిషన్,ముద్దగల్ల రాజు,దొడ్ల అశోక్. భాస్కర్ సెట్. రమేష్ గుప్తా. అర్జున్. చంద్రం. అబ్దుల్ అజీజ్. బొడ్డు రవి. అధిక సంఖ్యలో అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కులస్తులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### – తెలంగాణ మున్నూరు కాపు సంఘాలు

**ఖైరతాబాద్: ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షలకు పైగా ఉన్న మున్నూరు కాపు కులస్తులకు 5000 కోట్ల తో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రెండువేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్నూరు కాపు సంఘం డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు ఎడ్ల రవికుమార్, మున్నూరు కాపు యువత అధ్యక్షులు బండి సంజీవ్ తో కలిసి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర వహించిన మున్నూరు కాపు కులస్తులకు గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అంద లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పొందుపరిచారని అందుకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాలు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తుందని తెలిపారు. రాబోయే ఎంపీ ఎలక్షన్ కన్నా ముందు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు రెండు ఎకరాల భూమి, మూడు కోట్ల రూపాయలను కేటాయించి తమ జాతి విద్యార్థుల వసతి గృహాలు ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్వీ మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్నూరుకాపు సంఘం యువజన విభాగం అధ్యక్షులు బండి సంజీవ్



పటేల్, ఆరె దశరథం. పటేల్, తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి తేళ్ల హరికృష్ణ, కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జొన్నల సురేఖ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారి లత, ఉమారాణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి కి చేరిన బీజేపీ విజయ సంకల్పయాత్ర

### – ఘనస్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు

**మౌలాలి, ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):**

బీజేపీ చేపట్టిన విజయసంకల్పయాత్ర శనివారం సాయంత్రం మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మౌలాలికి చేరుకుంది. ఉప్పల్ నియోజకవర్గం నుంచి మౌలాలి కమాన్ వద్దకు చేరుకున్న ఈ యాత్రకు స్థానిక కార్పొ రేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఆధ్వర్యం లో నాయకులు, కార్య కర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఘన స్వాగ తం పలికారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ నేత మురళీధర్ రావు,మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు శిల్పారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం అధ్యక్షుడు ఆర్ కె శ్రీనివాస్, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమా ర్, సీనియర్ నేతలు బాలలింగం, గున్నాల చంద్రశేఖర్ యాదవ్ తది తరులు హజరైనారు. ఈ సందర్భంగా మురళీధర్ రావు మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి, అణగారిన వర్గాల అభివృద్ధి మోదీ తోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలి పారు. ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర





ప్రభుత్వం చేపట్టిన అభి వృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నా రు. వచ్చే ఎన్నికల్లో 370 స్థానాలు గెలుచుకోవడం తథ్యమని, మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలం గాణ నుండి అత్యధిక ఎంపీ సీట్లు గెలవబోతు న్నామన్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ జిల్లా కో కోశాధికారి జీడి. బాలచం దర్ గౌడ్,బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు సంది ళ్ళ రమేష్ గౌడ్, గున్నాల లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సింగం. లింగారావు, మౌలాలి డివిజన్ అధ్య క్షుడు అనిపెద్ది సాయి బాబు,జై శ్రీ రాం కిరణ్ , మేకల మోహన్ యాదవ్, కిరణ్ శ్రే, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ‘కమాన్’ రోడ్డు విస్తరించినా.. ఆర్టీసీ బస్సు తిరుగుడేది...?

## కొత్త ‘ఎమ్మెల్యే’... కొత్త ‘సర్కార్’ పాలనలో..ఆర్టీసీ ..బస్సులు ఏవీ....??

## అంతర్గత కాలనీలకు బస్సుల ఇబ్బందులు తీరేదెన్నడూ...?

**మౌలాలి, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):** కొత్త ‘ఎమ్మెల్యే’ వచ్చినా... కొత్త ‘సర్కార్’ పాలన ఏర్పడినా...ఆర్టీసీ బస్సులు లేక ప్రయాణీ కులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఇది గ్రేటర్ పరిధిలోని




మల్కాజిగిరి నియోజకవర్గంలోని మౌలాలి ప్రజల తీరని వ్యథ. మౌలాలి కమాన్ రోడ్డు మార్గం నుంచి గ్రేటర్ లోని పలు ప్రాంతాలకు వెళ్లడానికి అవసరమైన బస్సులు పునరుద్ధరించక పోవడంతో ప్రయాణి కులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ ప్రధాన రహదారి పై ఉన్న కమాన్ ను గత 20 ఏళ్ళ క్రితం అర్ధరాత్రి ఓ గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఇది పాక్షి కంగా దెబ్బతింది. దీంతో కమాన్ మ-రమ్మతులు, రోడ్డు విస్త రణ పనులు కారణంగా ఈ ప్రాంతానికి ఆర్టీసీ బస్సులు రాక పోకలు నిలిచి పోయాయి. ప్రజా ప్రతినిధులు, పాలకులు మారారు.ఏళ్ల తరబడి సమస్య మాత్రం అలాగే ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఈ క్లిష్ట సమస్యను పరి ష్కరిస్తానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు, స్థాని కులకు హామీనిచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆయన కమాన్ రోడ్డు విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. కమాన్ కు ఇరు వైపులా ఉన్న ఇళ్ళు కోల్పోయే బాధితులందరికి ప్రభు త్వం ద్వారా నష్ట పరిహా రం ఇప్పించారు. ఎట్టకేల కు 2023 లో కమాన్ రోడ్డు విస్తరణ పనులను పూర్తయ్యాయి. దీంతో కమాన్ సమీపానున్న ఇళ్ల యజమానులు, తమ పాత ఇళ్లను నేల మట్టం చేసి, వాటి స్థానంలో కొత్త ఇళ్లు, అపార్టుమెంట్లు కట్టుకున్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తి కావడంతో ఇరు వైపులా బిటీ రోడ్లు వేశారు. అప్ప ట్లో మైనంపల్లి ఆదేశాలు మేరకు అధికారులు ఆగమేఘాల మీద 3 కె నెంబర్ ఆర్టీసీ బస్సు ను మౌలాలిలో తిప్పారు. ఇంకేముంది.,తమ కష్టా లన్నీ తీరి పోయాయని, మౌలాలి నుంచి నగరం లోని అన్ని ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులలో ఎంచ క్కా తాము ప్రయాణం చేయవచ్చునని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. అందరూ ఎన్నికల హడావిడిలో మునిగి పోయి ప్రచారం పర్వంలో మునిగి పోయారు. ఎవ రికి వారు మౌలాలికి తాము ఆర్టీసీ బస్సు తీసుకు వచ్చా మంటే.., లేదు లేదు తామే తీసుకు వచ్చామని, తమ ప్రభుత్వ హయంలోనే మౌలాలి కమాన్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేశామని కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీల నాయకులు విస్తృతంగా ప్రచారం చేసు కున్నారు. ప్రజలను ఓట్లు అడిగారు.. ఎన్నికల ఫలితాలు వచ్చాయి. కొత్త ఎమ్మెల్యే వచ్చారు... కొత్త సర్కార్ కొలువు తీరింది. కాంగ్రెస్ సర్కార్ రెండు నెలల పాలనలో మహిళ లందరికి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకం విజయవంతంగా కొనసా గుతుంది. కాని, మౌలాలి కమాన్ రోడ్డులో మాత్రం ప్రయాణీకుల బాధలు తీర లేదు. ఈ మార్గం లో కేవలం ఒక్కటే ( 3 నెంబర్) ఆర్టీసీ బస్సు సర్వీసు మాత్రమే నడు స్తోంది. గతంలో నడిపిన బస్ సర్వీసులను ఈ మార్గం లో నేటికీ పున రుద్ధరించక పోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు తాము ఉచి త ఆర్టీసీ బస్సు సౌకర్యా న్ని వినియోగించుకో లేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అంతర్గత కాలనీలకు బస్సులు లేక అవస్థలు..**

మౌలాలి కమాన్ రోడ్డుకు సమీపంలో సుమారు 50 కు పైగా కాలనీలు, బస్తీలు విస్తరించి ఉన్నాయి. ఈ కమాన్ మార్గం నుండి మల్కాజిరి చౌరస్తా వరకు వెళ్లాలంటే బస్సు లేక ప్రజలు ఆటోలు, ద్విచక్ర వాహనాలను ఆశ్రయించా ల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అనేక మంది విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు.మల్కాజిగిరి లోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయా లకు వెళ్లడానికి బస్సులు లేక ఆటో లను ఆశ్రయిం చి జేబులు గుల్ల చేసుకుం టున్నారు. తమ కాలనీల లో సమస్యలను అధికా రులను కలిసి వారికి సమస్యలు చెప్పు కోవాల న్నా, వినతిపత్రాలు ఇవ్వాలన్నా సర్కిల్ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుంది. గతంలో మౌలాలి కమాన్ నుంచి 16 బి, 16 హెచ్ ఆర్టీసీ బస్సులు నడిపే వారు. కమాన్ మార్గం మూసి వేతతో ఈ బస్సులన్ని రద్దు చేశారు. ముఖ్యంగా 16 బి ఆర్టీసీ బస్సు పాత




మల్కాజిగిరి మీదుగా ఉప్పరిగూడ, జెడ్ఎస్ నుండి తిప్పేవారు. ఇవి ప్రజలకు ఎంతో అనువు గా ఉండేవి. 16 హెచ్ బస్సు గతంలో కమాన్ మార్గం మూత పడటంతో జెడ్ టీఎస్, హెచ్ బీ కాలనీ, యునాని ఆసు పత్రి మీదుగా ఇసిఐఎల్ వరకు నడు-స్తున్నాయి. గతంలో సికింద్రాబాద్, కోఠి, అఫ్జల్ గంజ్ తదితర ప్రాంతాల నుంచి ఘట్కేసర్ వరకు ఆర్టీసీ బస్సులు అన్ని మౌలాలి కమాన్ రోడ్డు మార్గంలో నడిచేవి. ఈ రోడ్డు మార్గం పూర్తీ అందుబాటులోకి వచ్చినా, నేటికి గతంలో తిప్పినా, అన్ని ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరణ చేయక పోవడంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం. ఇకనైనా రద్దయిన ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించా లని ప్రయాణికులు, స్థాని క ప్రజలు కోరుతున్నారు.

**ఆర్టీసీ బస్సులు నడిపితే మేలు : సంపత్ కుమార్, మౌలాలి**



మౌలాలి కమాన్ రోడ్డు నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్ళేందుకు అనువుగా గతంలో రద్దు చేసిన ఆర్టీసీ బస్సులను ఇక నైనా నడపాలి. ఈ రూట్ లో బస్సులను నడిపితే మల్కాజిగిరి నుంచి ఈసీఐఎల్ కు కేవలం 10 నిమిషాల వ్యవధిలోనే చే రుకునే అవకాశం ఉంది. ప్రజల నుంచి ఆర్టీసీకి మంచి ఆదరణ లభి స్తుంది. కమాన్ రోడ్డు విస్తరణ పూర్తయినా ఆర్టీసీ బస్సులకు మోక్షం లేక పోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**డ్డారు. ఇకనైనా అధికారులు స్పందించి రద్దు చేసిన ఆర్టీసీ బస్సు లను పునరుద్ధరించాలి**

**బస్సులు లేక అవస్థలు: షేక్ జాన్ , భరత్ నగర్, మౌలాలి**



కమాన్ రోడ్డు అభివృద్ధి చెందినా, ఆర్టీసీ బస్సులు లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మౌలాలి లోని కొన్ని నెలలుగా అంతర్గత బస్తీలు , కాలనీలకు ఆర్టీసీ బస్సులు లేవు. గతంలో భరత్ నగర్, షఫీనగర్ , ఆర్టీసీ కాలనీల మీదుగా బస్సులు నడిచేవి. మౌలాలి కమాన్ రోడ్డు నుంచి ఎస్పీనగర్, గాయత్రీనగర్ మీదుగా ఏఎస్ రావు నగర్, యాప్రాల్ వరకు ఆర్టీసీ బస్సులు నడిపే వారు. బస్సులు లేక పోవడంతో ముఖ్యంగా మహిళలు, యువతులు, బాలికలు

ఆటో ఎక్కాల్సి వస్తోంది. ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉన్నా లాభం లేకుండా పోయింది. బస్సు ఎక్కాలంటే ఓల్డ్ సఫిల్ గూడ , యునాని ఆసుపత్రి, జెడ్ టీఎస్ చౌరస్తా తదితర దూర ప్రాంతాన ఉన్న బస్టాప్ లకు నడిచి వెళ్ళి ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయాల్సి వస్తుంది. కనీసం 16 హెచ్, 16 బి,16 ఆర్ ఆర్టీసీ బస్సులు మౌలాలి కమాన్ బస్టాప్,ఆర్టీసీ కాలనీ , భరత్ నగర్ ల మీదుగా నడిపితే స్థానికులకు ఉపయోగకరంగా ఉంటుంది.

## నరేంద్ర మోదీ నాయ కత్వంలోనే భద్రంగా దేశ భవిష్యత్తు : కరుణ గోపాల్

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీ నాయక త్వంలోనే దేశ భవిష్యత్తు భద్రంగా ఉంటుం దని బిజెపి నేషనల్ ఇన్చార్జ్ ఉమెన్స్ పాలిటిక్స్ అండ్ రీసెర్చ్ కరుణ గోపాల్ అన్నారు.శనివారం




ఓల్డ్ నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ లో కరుణ గోపాల్ ఆధ్వర్యం లో మల్కాజిగి రి, నేరేడ్ మెట్ ప్రాంతాని కి చెందిన దాదాపు 150 మంది మహిళలు, యువ కులు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో కరుణ గోపాల్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశం కోసం, ధర్మం కోసం కృషి చేస్తున్నారని కొని యాడారు. ప్రపంచ దేశాలకు ధీటుగా భారత్ ను తీర్చిదిద్దాలన్న ధృఢ సంకల్పంతో ముందడుగు వేస్తున్నారని చెప్పారు. దేశ రక్షణతో పాటు, దేశ ప్రజల విశ్వాసాలను కాపా డటానికి ముందుకు వెళు తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం ఈ దేశానికి అవశ్యమన్నారు. కేంద్రం లో దేశంలో మోడీ పాలనలో కొనసాగుతున్న అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షి తులై మహిళలు, యువ త బిజెపిలో చేరుతుండ టం ఆనందంగా ఉందన్నా రు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లో బీజేపీ ప్రభుత్వమే ఏర్ప డటం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ కుప్పుస్వామి, లయన్ విజయ్ కుమార్, లయన్ రాజా రామ్మోహన్ రావు తది తరులు పాల్గొన్నారు

## ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులైన డాక్టర్ జి చిన్నారెడ్డి

–అభినందనలు తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు, మాజీ మంత్రి



డా.జిల్లెల్ల చిన్నారెడ్డికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి శనివారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు.40 యేళ్ళ సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా పేరుగాంచిన చిన్నారెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్యాబినెట్ హెూదాతో కూడిన సముచిత స్థానాన్ని కల్పించి గౌరవించారు.రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉ పాధ్యక్షుడిగా నియామకం కావడం వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో తోడ్పాటునిస్తుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు.రాజకీయంగా ఎంతో అనుభవం గల చిన్నారెడ్డికి రాష్ట్ర క్యాబినెట్లో స్థానం దక్కడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

## సమ్మక్క, సారలమ్మ” దేవతలను దర్శించుకున్న పిట్టల శ్రీనివాస్ దంపతులు

**మౌలాలి, ఫిబ్రవరి24, (ప్రజాజ్యోతి):** మేడారంలో కొలువుదీరిన “సమ్మక్క, సారలమ్మ” దేవతలను శనివారం వినాయక్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పిట్టల శ్రీనివాస్ కుటుంబ సమే తంగా దర్శించుకున్నారు. సమ్మక్క సారక్క దేవత లను దర్శించుకుని ఆశీ ర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమ్మవార్ల దర్శనంతో ప్రతి ఒక్కరి కి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సమ్మక్క, సారలమ్మ కృప తో తెలంగాణ రాష్ట్రం మరింతగా అభివృద్ధి పథంలో దూసుకుని పోవాలన్నారు. అమ్మ వార్ల దయతో వర్షాలు బాగా కురిసి, పాడి పంట లతో తెలంగాణ రాష్ట్రం సస్య శ్యామలం కావాలని ఆయన ఆకాంక్షించారు. మేడారంలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిం చడం సాహసోపేత నిర్ణ యమన్నారు. ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు. ఆసియా ఖండం లోనే అతి పెద్దదైన సమ్మక్క సారక్క జాతర కు అధిక సంఖ్యలో భక్తు లు పోటెత్తడంతో విజయ వంతమైందన్నారు.



ప్రజాజ్యోతి
ఆదివారం 26-02-2024

## వక్స్ బోర్డు చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
తెలంగాణ రాష్ట్ర వక్స్ బోర్డు నూతన చైర్మన్ గా ఎన్నికైన సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ ను హైదరాబాద్ లోని హజ్



హౌం లో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ శని వారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ ఒబేదుల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్ అలి, గులాం జహీర్, షా ఫైసల్, మూసా జాఊష్, ఫక్రుద్దీన్, ఖాధర్, జహీద్, మహ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న జడ్చర్ల ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి



బ్రహ్మోత్సవాలలో భాగంగా శని వారం దేవాలయంలో నిర్వహించిన కళ్యాణంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనంపల్లి శశికళ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ముస్లిం స్మశాన వాటిక సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి24(ప్రజా జ్యోతి):**
వనపర్తి ఎమ్మెల్యే.మేఘారెడ్డి ఆదేశాసారం వనపర్తి



పట్టణంలోని ముస్లిం స్మశాన వాటిక అభివృద్ధి పనులను శనివారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సతీష్ కుమార్ గారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుచీర్ల చందర్, కౌన్సిలర్లు వెంకటేష్, బ్రహ్మం, విభూది నారాయణ, లక్ష్మీ రవి, సుమిత్ర యాదగిరి, కాంగ్రెస్ నాయకులు కృష్ణ బాబు, మన్యంకొండ, లతీఫ్, అస్లాం,మన్సూర్ అలీ, జహంగీర్,ఫజల్, సమీర్, సోఫీ, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు నోడల్ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):**
రానున్న పార్లమెంటు ఎన్నికలకు నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను నిబద్ధతతో బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంటు ఎన్నికల సంసిద్ధతపై అదనపు కలెక్టర్ యం. నగేశ్ తో కలిసి నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి విధుల పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన విధులను,బాధ్యతలను ఎన్నికల నిబంధనల ప్రకారం బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ప్రతి ఒక్క అధికారి ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి పేజిని తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఎన్నికల విధులు సక్రమంగా పూర్తి చేసేందుకు నోడల్ అధికారులు అవసరమైన సిబ్బందిని ముందుగానే ఎంపిక చేసుకొని వారికి సరైన శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. ఎన్నికల విధుల్లో అధికారులు ఎలాంటి పక్షపాతం, నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని ఆదేశించారు. వచ్చే వారం రోజుల్లో సెక్టర్ అధికారులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు.ఎన్నికల సమయంలో పోస్టల్ బ్యాలట్ కు సంబంధించి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు.శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు.అధికారులంతా సమన్వయం చేసుకొని ఎన్నికల విధులు నిర్వహించాలని, అప్పుడే సమస్యలు రాకుండా చేయవచ్చని చెప్పారు. ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కుపై కళాశాలల్లో స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సీ విజిల్, ఫిర్యాదుల స్వీకరణ,పోస్టల్ బ్యాలెట్ అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పలు అంశాలపై నియమింపబడిన నోడల్ అధికారులు వారి విధులు జగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఈవీఎంల తరలింపు, అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు, పోలింగ్ సిబ్బందికి కావల్సిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు



చేయాలన్నారు.జీపీఎస్ ట్రాకింగ్ మానిటరింగ్ వాహనాలు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు.నోడల్ అధికారులందరినీ జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని,ఎన్నికల సంబంధిత కార్యకలాపాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసు కోవాలన్నారు.ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించడం, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చాలా తీవ్రంగా పరిగణించబడుతుందని,అమలులో ఉన్న ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోబడుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, అందరు నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రద్ధ వహించాలి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వసతి గృహ స్పెషల్ ఆఫీసర్ (ఆడిట్ ఆఫీసర్) శ్రీనివాస్ అన్నారు.
శనివారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రత్యేక తరగతులకు గైరాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి హాజరు శాతం తగ్గకుండా చూడాలని వసతి గృహ సంక్షేమ అధికారికి సూచించారు విద్యార్థులు ఏ ఏ



సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చని అన్నారు సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అంతకుముందు వసతి గృహ పరిసర ప్రాంతాలు వంటగది రికార్డులను పరిశీలించారు పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి రుచి చూశా విద్యార్థులు భోజనానికి ముందు తర్వాత చేతులు సబ్బుతో కడుకోవాలని అన్నారు. మెనూపకారంగా నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. ఆంజనేయులు, వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ల పంపిణి

**మిడ్జిల్ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మండల కేంద్రానికి చెందిన బరిగెల రాజరత్నం రానున్న పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, కంపాస్ పెట్టెలు పంపిణీ చేశారు, శనివారం ఉదయం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మరియు కస్తూర్బా గాంధీ పాఠశాలలోని దాదాపు 200 మంది విద్యార్థులకు ప్యాడ్లు, కంపాస్ పెట్టెలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర ప్రభుత్వ న్యాయవాది వెంకటేశ్వర్లు ఫస్ట్ ర్యాంకు వచ్చిన వారికి 10000, రెండో ర్యాంకుకు 5000 ఇస్తానని చెప్పారు, న్యాయ విద్యార్థి బిల్ గేట్స్ మాట్లాడుతూ అహర్నిశలు కష్టపడి తమ యొక్క లక్ష్యాలను సాధించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గౌస్, రాము, కిరణ్, రూతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబ్ నగర్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పరికె నాగభూషణం

**మహబూబ్ నగర్ ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా పరికే నాగభూషణం శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో సూర్యాపేట జిల్లాలో లా అండ్ ఆర్డర్ డిఎస్పీ గా పనిచేసి పార్లమెంట్ ఎలక్షన్ సందర్భంగా జరిగిన బదిలీలలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మహబూబ్ నగర్ జిల్లా కు బదిలీ కాగా శని వారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించడం జరిగింది.



# పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచని పటాన్ చెరు

## బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

సంగారెడ్డి,ఫిబ్రవరి24: పాలకుల చిత్తశుద్ధి లోపంతోనే ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం పటాన్ చెరు ఏలాంటి అభివృద్ధి చెందలేదని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘుందన్ రావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఈదుల నాగులపల్లిలో రైల్వే టెర్మినల్ భూసేకరణ వద్దే ఆగిపోవటం విచారకరమన్నారు. 153 కిలోమీటర్ల రింగ్ రోడ్డు నిర్మాణం సాధ్యమైనా కొల్లూరు వద్ద కిలోమీటర్ సర్వీస్ రోడ్డును ఇవ్వలేకపోవటం బాధాకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి రియల్ ఎస్టేట్ మీద



ఉన్న ప్రేమ సర్వీస్ రోడ్డు నిర్మాణం పై లేదని మండిపడ్డారు. పటాన్ చెరులో గొప్ప లాండ్ బ్యాంకు ఉన్నా ఐటి సెజ్ అభివృద్ధి చేయలేదన్నారు. లక్డారంలో క్రషర్లు రూపంలో గుట్టలను, కొండలను కరిగించేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకే ప్రజలు పట్టం కడతారని రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు.